TGTEL/26/A4985

# ఆదాబ్ సైబరాబాద్

ADAAB CYBERABAD

ఎడిటర్ : బిఎస్ శివ కుమార్ | సంపుటి : 1 | సంచిక : 61 | ఆదివారం, సెప్టెంబర్ 13, 2026 , | పేజీలు - 4 | వెల: 5/-

EDITOR : BILLALPURSARA SHIVA KUMAR | VOLUME : 1 | ISSUE: 61 | 13-09-2026 (SUNDAY) | PAGES: 4 | RS : 5/-

### 2034 నాటికి వన్ ట్రిలియన్ డాలర్ల ఆర్థిక వ్యవస్థే

# తెలంగాణ లక్ష్యం

- హైదరాబాద్ లో వికేంద్రీకృత నగర పాలనను అందుబాటులోకి తెస్తున్నామన్న శ్రీధర్ బాబు
- దీని కోసమే క్యూర్ యాక్ట్ 2026ను రూపొందించామని వెల్లడి
- హైదరాబాద్ ప్రపంచ స్థాయి మెట్రోపాలిటన్ సిటీగా ఎదిగిందన్న మంత్రి



**హైదరాబాద్:** హైదరాబాద్ నగరంలో రాబోయే 20 నుంచి 30 ఏళ్ల భవిష్యత్ అవసరాలకు అనుగుణంగా వికేంద్రీకృత నగర పాలనను అందుబాటులోకి తెస్తున్నట్లు తెలంగాణ మంత్రి శ్రీధర్ బాబు తెలిపారు. ఇందుకోసమే ప్రత్యేకంగా 'క్యూర్ యాక్ట్- 2026' శాసనాన్ని రూపొందించినట్లు శాసనసభలో ఆయన వెల్లడించారు. నగర పరిపాలనను మరింత వేగవంతంగా, పారదర్శకంగా, ప్రజా సమన్వయంతో ఆధునిక సాంకేతికతకు అనుగుణంగా తీర్చిదిద్దడమే ఈ కొత్త చట్టం ప్రధాన ఉద్దేశమని పేర్కొన్నారు. 'తెలంగాణ రైజింగ్ 2047' పాలసీ విజన్‌లో భాగంగా 2034 నాటికి తెలంగాణను 1 ట్రిలియన్ డాలర్ల ఆర్థిక వ్యవస్థగా, 2047 నాటికి 3 ట్రిలియన్ డాలర్ల స్థాయికి తీర్చిదిద్దడమే ప్రభుత్వ లక్ష్యమని చాటిచెప్పారు. చార్మినార్ నుంచి హైటెక్ సిటీ వరకు, మూసీ తీరం నుంచి ఫైనాన్షియల్ డిస్ట్రిక్ట్ వరకు ప్రపంచ స్థాయి మెట్రోపాలిటన్ నగరంగా హైదరాబాద్ ఎదిగిందని మంత్రి కొనియాడారు. ఐటీ, ఫార్మా, లైఫ్ సైన్సెస్, ఏరోస్పేస్, డేటా సెంటర్లు, గ్లోబల్ కేపబిలిటీ సెంటర్లకు (+జజ) ప్రధాన కేంద్రంగా మారిన హైదరాబాద్... రాష్ట్ర ఆర్థిక రంగానికి ప్రధాన గ్రోత్ ఇంజన్ అని గుర్తుచేశారు. 2025-26 ఆర్థిక సంవత్సరంలో రాష్ట్ర జీఎస్‌డీపీ 10.7 శాతం వృద్ధితో రూ.17.82 లక్షల కోట్లకు చేరిందని... ఇందులో క్యూర్ పరిధిలోని హైదరాబాద్, రంగారెడ్డి, మేడ్చల్ మల్కాజ్‌గిరి జిల్లాలే సింహభాగం భాగస్వామ్యం వహిస్తున్నాయని ఆర్థిక గణాంకాలతో వివరించారు.ప్రస్తుతం నగరం ఔటర్ రింగ్ రోడ్డు వరకు వేగంగా విస్తరించిన నేపథ్యంలో మౌలిక సదుపాయాలను సమర్థవంతంగా నిర్వహించేందుకు ఓఆర్‌ఆర్ పరిధికి ప్రత్యేక కార్యనిర్వాహక వ్యవస్థను ఏర్పాటు చేస్తున్నట్లు మంత్రి శ్రీధర్ బాబు ప్రకటించారు. తాగునీటి సరఫరా, మురుగునీటి శుద్ధి, ప్రజా రవాణా, ట్రాఫిక్ నివారణ, చెత్త నిర్వహణ, వరదల నియంత్రణ, పర్యావరణ పరిరక్షణ వంటి కీలక శాఖలను ఒకే గొడుగు కిందకు తెచ్చి నగరపాలనను అంతర్జాతీయ ప్రమాణాలకు చేర్చడమే సీఎం రేవంత్ రెడ్డి నేతృత్వంలోని తమ ప్రభుత్వ ధ్యేయమని స్పష్టం చేశారు.

### కేసీఆర్ హయాంలోని భూ అక్రమాలను

## అసెంబ్లీ ముందు ఉంచుతాం



**హైదరాబాద్, సెప్టెంబర్ 12 :** కేసీఆర్ హయాంలో తెలంగాణలో పేదలకు అందాల్సిన ఆస్తులపై కన్నేశారని మంత్రి పొంగులేటి శ్రీనివాస్‌రెడ్డి ఆరోపించారు. ఆ భూములను కొల్లగొట్టేందుకు మాస్టర్ స్కెచ్ వేశారని పేర్కొన్నారు. 22ఏ సంబంధిత భూముల సమస్యలపై అసెంబ్లీలో లఘు చర్చను మంత్రి పొంగులేటి ప్రారం భించారు.ఆ మాస్టర్ స్కెచ్‌లో భాగమే ధరణిని తీసుకువచ్చారని ఆరోపించారు. ప్రజల అభిప్రాయాలు తీసుకోకుండా ధరణిని తీసుకొచ్చారని అన్నారు. నలుగురు వ్యక్తులు నాలుగు గోడల మధ్య అర్ధరాత్రి నిర్ణయం తీసుకున్నారని చెప్పారు. ధరణి వచ్చాక పేదలు అనేక కష్టాలు, ఇబ్బందులు ఎదుర్కొన్నారని తెలిపారు. తెలంగాణ భూములను విదేశీ సంస్థలకు తాకట్టు పెట్టారు..ధరణి నిర్వహణ కాంట్రాక్ట్‌ను కూడా తమకు అనుకూలమైన సంస్థకే ఇచ్చారని మంత్రి పొంగులేటి చెప్పారు. తెలంగాణ భూములను విదేశీ సంస్థలకు తాకట్టు పెట్టిన ఘనత కేసీఆర్ ప్రభుత్వానిదని ఆరోపించారు. తాకట్టు పెట్టిన భూములను మరో సంస్థకు బదిలీ చేశారని ధ్వజమెత్తారు. తెలంగాణ భూములను సొంత ఆస్తుల్లా ఇష్టానుసారంగా రిజిస్ట్రేషన్లు చేశారని అన్నారు. కేసీఆర్ హయాంలోని అక్రమాలన్నింటినీ ఒక్కొక్కటిగా తాము సభ ముందు ఉంచుతామని స్పష్టం చేశారు. బీఆర్‌ఎస్‌లో ఉన్న నాయకులు.. మాజీ మంత్రులు.. ఎమ్మెల్యేలు కూడా ధరణిపై మాట్లాడారని చెప్పారు.మంచి చేయాలని.. కానీ విషం చిమ్మే సంస్కృతి సరికాదని పేర్కొన్నారు.

### తెలంగాణ భవన్‌లో

## 'నమూనా అసెంబ్లీ'




**హైదరాబాద్:** కాంగ్రెస్ ప్రభుత్వం, ముఖ్యంగా ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డిని లక్ష్యంగా చేసుకుని బీఆర్ఎస్ పార్టీ విమర్శనాస్త్రాలు సంధించింది. తమ ఎమ్మెల్యేలను అసెంబ్లీ నుంచి సస్పెండ్ చేయడాన్ని నిరసిస్తూ శనివారం హైదరాబాద్‌లోని తెలంగాణ భవన్‌లో 'మాక్ అసెంబ్లీ' నిర్వహించారు. ఈ వేదిక ద్వారా ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి తీరుపై, ప్రభుత్వ హామీల అమలుపై బీఆర్ఎస్ నేతలు తీవ్రస్థాయిలో వ్యంగ్యాస్త్రాలు విసిరారు. ఈ మాక్ అసెంబ్లీలో జహీరాబాద్ ఎమ్మెల్యే మాణిక్ రావు స్పీకర్‌గా వ్యవహరించగా, మాజీ మంత్రి తలసాని శ్రీనివాస్ యాదవ్ ముఖ్యమంత్రి పాత్రను పోషించి రేవంత్ రెడ్డిని అనుకరిస్తూ మాట్లాడారు. ఇటీవల మంత్రివర్గం నుంచి కొండా సురేఖను తొలగించిన అంశాన్ని ప్రస్తావిస్తూ, "కొండా సురేఖ కుమార్తె నా గురించి మాట్లాడినందుకే ఢిల్లీకి వెళ్లి, మూడు రోజులు ఉండి, ఆమెను (సురేఖను) అణచివేసి వచ్చాను. కేబినెట్ నుంచి తీసేయక ఏం చేయగలను?" అని వ్యంగ్యంగా వ్యాఖ్యానిం చారు.కాంగ్రెస్ ప్రకటించిన 100 రోజుల హామీలపైనా తలసాని చురకలంటించా రు. "100 రోజుల్లో హామీలు అమలు చేస్తామని చెప్పాం కానీ, ఏ 100 రోజుల్లో అని చెప్పామా? ఢిల్లీలో మాకూ కొన్ని ఇబ్బందులు ఉంటాయి కదా" అంటూ ఎద్దేవా చేశారు.

### లైంగిక వేధింపుల

## ఆరోపణలు

**'ఢీ-10' డ్యాన్స్ షో విన్నర్ రాజు అరెస్ట్**



తెలుగు రాష్ట్రాల్లో గుర్తింపు పొందిన 'ఢీ-10' డ్యాన్స్ షో విజేత రాజును హైదరాబాద్ మియాపూర్ పోలీసులు అరెస్ట్ చేశారు. లైంగిక వేధింపులకు పాల్పడటమే కాకుండా సినిమా అవకాశాలు ఇప్పిస్తానని చెప్పి మోసం చేశాడని ఓ యువతి ఇచ్చిన ఫిర్యాదుతో పోలీసులు ఈ చర్యలు తీసుకున్నారు. నిందితుడిని అదుపులోకి తీసుకుని కోర్టులో హాజరుపరచగా, న్యాయస్థానం రిమాండ్ విధించింది.వివరాల్లోకి వెళితే.. ఓ యువతి ఈ నెల 9న మియాపూర్ పోలీసులకు రాజుపై ఫిర్యాదు చేసింది. తనను లైంగికంగా వేధించాడని, సినీ రంగంలో అవకాశాల పేరుతో వంచించాడని ఫిర్యాదులో పేర్కొంది. దీని ఆధారంగా కేసు నమోదు చేసుకున్న పోలీసులు దర్యాప్తు చేపట్టారు. ఆరోపణలకు సంబంధించి ప్రాథమిక ఆధారాలు లభించడంతో రాజును అరెస్ట్ చేసి రిమాండ్‌కు తరలించారు.

### అన్ని సౌకర్యాలు అందిస్తాం, భక్తితో

## గణనాథుడిని పూజిద్దాం

- గణేశ్ మండప నిర్వాహకులతో సీఎం రేవంత్ రెడ్డి భేటీ
- అసెంబ్లీ ఆవరణలోని శాసన మండలి కాన్ఫరెన్స్ హాల్‌లో గణేశ్ ఉత్సవ ఏర్పాట్లపై సీఎం రేవంత్‌రెడ్డి సమీక్ష జరిపారు.



**హైదరాబాద్:** గణేశ్ ఉత్సవాలు ముగిసే వరకు మున్సిపల్, పోలీస్ శాఖ నిరంతర పర్యవేక్షణ చేయాలని సీఎం రేవంత్ రెడ్డి ఆదేశించారు. కమాండ్ కంట్రోల్ సెంటర్?లో కంట్రోల్ రూం ఏర్పాటు చేసుకోవాలని సూచించారు. అసెంబ్లీ ఆవరణలోని శాసనమండలి కాన్ఫరెన్స్ హాల్‌లో హైదరాబాద్?లో గణేశ్ ఉత్సవ ఏర్పాట్లపై సీఎం రేవంత్‌రెడ్డి సమీక్ష జరిపారు. ఈ సందర్భంగా అధికారులకు సీఎం రేవంత్ పలు కీలక సూచనలు చేశారు. గణేశ్ ఉత్సవాల పర్యవేక్షణ, సమన్వయానికి ప్రత్యేక అధికారులను నియమించాలని ఆదేశించారు. శాంతి భద్రతలకు విఘాతం కలగకుండా జాగ్రత వహించాలని సూచించారు. ఇందుకు నిర్వాహకుల నుంచి సహకారం ఉండాలన్నారు. హైదరాబాద్ ప్రశాంతంగా ఉంటేనే పెట్టుబడులు వస్తాయని అన్నారు. సమస్యలు ఏమున్నా పరిష్కరించడానికి ప్రభుత్వం సిద్ధంగా ఉందని రేవంత్ రెడ్డి పేర్కొన్నారు.దేశంలో ఎక్కడా లేని విధంగా తెలంగాణ రాష్ట్రంలో గణేశ్ మండపాలకు ఉచిత విద్యుత్ అందిస్తున్నామని సీఎం రేవంత్ రెడ్డి తెలిపారు. మండప నిర్వాహకులు సంబంధిత అధికారుల వద్ద దరఖాస్తు చేసుకుని ఉచిత విద్యుత్ పొందాలని సూచించారు. తమ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత గత సంప్రదాయాన్ని పునరుద్ధరించామన్నారు. సమస్యలు తెలుసుకునేందుకు స్వయంగా తానే సమీక్ష నిర్వహిస్తున్నామన్నారు. మండపాలకు అతిథులను ఆహ్వానిస్తే నిర్వాహకులు ఆ వివరాలు స్థానిక కమిషనరేట్?కు అందించాలని సూచించారు. ఊహించని పరిణామాలు జరిగినపుడు ఇబ్బందులు తలెత్తకుండా చర్యలు తీసుకునేందుకు ఆ సమాచారం ఉపయోగపడుతుందని ఆయన వివరించారు.

### కొండా సురేఖకు

## ఢిల్లీ నుంచి పిలుపు



**హైదరాబాద్** మంత్రి పదవి నుంచి బర్తరఫ్ అయిన కొండా సురేఖ వ్యవహారంలో అనూహ్య పరిణామం చోటు చేసుకుంది. ఆమెకు కాంగ్రెస్ అధిష్ఠానం నుంచి ఢిల్లీకి రావాల్సిందిగా పిలుపు అందింది. వెంటనే బయలుదేరి రావాలని పార్టీ పెద్దల నుంచి ఆమెకు సందేశం అందినట్లు తెలుస్తోంది. మంత్రివర్గం నుంచి తొలగించిన మరుసటి రోజే హైకమాండ్ రంగంలోకి దిగడం తెలంగాణ రాజకీయాల్లో ఆసక్తి రేపుతోంది.తెలంగాణ కాంగ్రెస్ వ్యవహారాల ఇన్‌ఛార్జి మీనాక్షి నటరాజన్, కొండా సురేఖతో స్వయంగా ఫోన్‌లో మాట్లాడారు. పార్టీ నిర్ణయాన్ని గౌరవించాలని, అధిష్ఠానం అండగా ఉంటుందని ఆమెకు హామీ ఇచ్చినట్లు సమాచారం. ఈ సంభాషణ జరిగిన కొద్ది గంటల్లోనే ఢిల్లీ నుంచి పిలుపు రావడం గమనార్హం.మంత్రి పదవి కోల్పోయి అసంతృప్తితో ఉన్న కొండా సురేఖను బుజ్జగించేందుకే అధిష్ఠానం ఈ చర్యలు చేపట్టినట్లు రాజకీయ వర్గాలు భావిస్తున్నాయి. ఆమెకు కేబినెట్ స్థాయి పదవిని అప్పగించే యోచనలో కాంగ్రెస్ పెద్దలు ఉన్నట్లు ప్రచారం జరుగుతోంది. అధిష్ఠానం పిలుపు మేరకు కొండా సురేఖ ఢిల్లీ పర్యటన తర్వాత ఈ వ్యవహారంపైమరింతస్పష్టత వచ్చే అవకాశం ఉంది.

### ఒకప్పుడు 'బలహీనత' ఇప్పుడు

## 'వృద్ధి ఇంజిన్'

**న్యూ ఢిల్లీ :**





ఒకప్పుడు 'బలహీనమైన బంధం'గా విమర్శలు ఎదుర్కొన్న భారత్, నేడు అదే కూటమికి 'వృద్ధి ఇంజిన్'గా మారింది. 2012లో ఢిల్లీలో బ్రిక్స్ శిఖరాగ్ర సదస్సు జరిగినప్పుడు, అసలు ఈ వర్ధమాన దేశాల కూటమిలో భారత్‌కు స్థానం ఉందా? అనే ప్రశ్నలు తలెత్తాయి. కానీ పద్నాలుగేళ్ల తర్వాత 2026లో విస్తరించిన కూట మికి భారత్ మరోసారి ఆతిథ్యం ఇస్తున్న వేళ, పరిస్థితులు పూర్తిగా మారిపోయాయి. ఇప్పుడు బ్రిక్స్ భవిష్యత్తును నిర్దేశించే కీలక శక్తిగా భారత్ అవతరించింది.2012 నాటి పరిస్థితులను పరిశీలిస్తే, భారత ఆర్థిక వ్యవస్థ తీవ్రమైన సవాళ్లను ఎదుర్కొంది. 2012-13లో వృద్ధి రేటు 5 శాతం కంటే దిగువకు పడిపోయింది, ద్రవ్యోల్బణం ఆందోళనకర స్థాయిలో ఉంది, రూపాయి విలువపై తీవ్ర ఒత్తిడి నెలకొంది. అంతర్జాతీయ రేటింగ్ ఏజెన్సీ 'స్టాండర్డ్ ఠ పూర్స్' అయితే, భారత్ తన 'ఇన్వెస్ట్‌మెంట్-గ్రేడ్' సార్వభౌమ రేటింగ్‌ను కోల్పోయే తొలి బ్రిక్ దేశంగా మారవచ్చని హెచ్చరించింది. 'బ్రిక్' అనే పదాన్ని సృష్టించిన ప్రముఖ ఆర్థికవేత్త జిమ్ ఓ'నీల్ సైతం, ఆ నాడు బ్రిక్ దేశాల్లో పెట్టుబడులకు భారత్ అత్యంత ఆకర్షణీయం కాని దేశంగా పేర్కొన్నారు. కొందరైతే భారత్ స్థానంలో ఇండోనేషియాను చేర్చాలనే వాదనలు కూడా వినిపించారు.

### ఆరోగ్య రంగంలో పెను మార్పులకు

## డబుల్ ఇంజిన్ సర్కారే కారణం



**అమరావతి :** రాష్ట్రంలో అత్యవసర వైద్యానికి మరింత బలం చేకూర్చేలా నేటి నుంచి క్రిటికల్ కేర్ యూనిట్లు అందుబాటులోకి వచ్చాయి. విజయవాడలో 249 కోట్ల రూపాయల వ్యయంతో నిర్మించిన 9 క్రిటికల్ కేర్ యూనిట్లు, 12 సమగ్ర ప్రజారోగ్య ప్రయోగశాలలను కేంద్ర ఆరోగ్య శాఖ మంత్రి జేపీ నడ్డాతో కలిసి ముఖ్యమంత్రి చంద్రబాబు ప్రారంబి చారు.అంతకుముందు ఉండవల్లిలోని సీఎం నివాసంలో ఇరువురు నేతలు భేటీ అయ్యారు. రాష్ట్రానికి సంబంధించిన పలు కీలక ప్రాజెక్టులపై సుదీర్ఘంగా చర్చించారు. అనంతరం విజయవాడ పాత ఆసుపత్రి వద్ద క్రిటికల్ కేర్ బ్లాక్‌ను కేంద్ర మంత్రి ప్రారంభించారు. 9 సీసీ బ్లాకులు, 12 పబ్లిక్ హెల్త్ ల్యాబ్‌లను వర్చువల్‌గా ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో సీఎంతో పాటు రాష్ట్ర వైద్యారోగ్యశాఖ మంత్రి సత్యకుమార్ యాదవ్, ఎంపీ కేశినేని శివనాథ్ (చిన్ని), స్థానిక ప్రజాప్రతినిధులు, ఉన్నతాధికారులు పాల్గొన్నారు.పేద, మధ్యతరగతి వర్గాలకు తగ్గనున్న ఖర్చు : ఈ సందర్భంగా సీఎం చంద్రబాబు మాట్లాడుతూ, "500 బెడ్లతో క్రిటికల్ కేర్ సేవలు అందుబాటులోకి వచ్చాయి. పేద, మధ్యతరగతి వర్గాలకు గణనీయంగా ఖర్చు తగ్గుతుంది. రాష్ట్రంలో ఆరోగ్య రంగాన్ని మరింత పటిష్టం చేస్తాం. సంజీవని ప్రాజెక్టు గేమ్‌ఛేంజర్‌గా మారబోతోంది. ప్రధాని మోదీ ఆధ్వర్యంలో ఆయుష్మాన్ భారత్‌గా మారబోతోంది. ఆయుష్మాన్ భారత్ పథకంతో చాలామందికి ప్రయోజనం చేకూరుతుంది. నడ్డా నాయకత్వంలో ఆరోగ్య రంగంలో కొత్త ఆవిష్కరణలు వచ్చాయి. ఆరోగ్య రంగంలో పెను మార్పులకు డబుల్ ఇంజిన్ సర్కారే కారణం. అర్హులైన వారికి రూ.5 లక్షల ఆరోగ్య బీమా. 2047 నాటికి ప్రపంచంలోనే మన దేశం ప్రథమ స్థానంలో ఉండాలి" అని ముఖ్యమంత్రి చంద్రబాబు తెలిపారు.

ఆదివారం, సెప్టెంబర్ 13, 2026
TGTEL/26/A4985
ఆదాబ్ సైబరాబాద్
ADAAB CYBERABAD



# మట్టి వినాయక విగ్రహాలతో పర్యావరణ పరిరక్షణ

**ఉచితంగా విగ్రహాలు పంపిణీ చేసిన మాజీ ఎమ్మెల్యే మహేష్‌రెడ్డి.**




ఆదాబ్ సైబరాబాద్, పరిగి, వినాయక చవితి సందర్భంగా పర్యావరణ పరిరక్షణలో భాగంగా పరిగి మాజీ ఎమ్మెల్యే కొప్పుల మహేష్‌రెడ్డి ఉచితంగా మట్టి వినాయక విగ్రహాలను పంపిణీ చేశారు. పూడూర్ మాజీ జడ్పీటీసీ మేఘామాల ప్రభాకర్‌గుప్తా ఆధ్వర్యంలో ఈ కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా మహేష్‌రెడ్డి మాట్లాడుతూ పర్యావరణ పరిరక్షణ ప్రతి ఒక్కరి బాధ్యత అన్నారు. వినాయక చవితికి మట్టి విగ్రహాలను ప్రతిష్ఠించి పర్యావరణాన్ని కాపాడాలని ప్రజలకు సూచించారు. పండుగను భక్తిశ్రద్ధలతో, ఆనందంగా జరుపుకోవడంతో పాటు తగిన జాగ్రత్తలు పాటించాలని కోరారు. అనంతరం ప్రజలకు మట్టి వినాయక విగ్రహాలను ఉచితంగా అందజేశారు. ఈ సందర్భంగా నియోజకవర్గ ప్రజలకు ముందస్తుగా శ్రీ సిద్ధి వినాయక చవితి శుభాకాంక్షలు తెలిపారు.

# కేసీఆర్ ఫామ్‌హౌస్ ఘటనపై దళితుల అవమానానికి నిరసన

**అట్రాసిటీ కేసులు నమోదు చేసి చర్యలు తీసుకోవాలి: డాక్టర్ గడ్డం శ్రీనివాస్**



అదాబ్ సైబరాబాద్, జవహర్‌నగర్: కేసీఆర్ ఫామ్‌హౌస్ వద్ద దళితులను అవమానించిన ఘటనపై చట్టపరమైన చర్యలు తీసుకోవాలని టీపీసీసీ రాష్ట్ర వైస్ చైర్మన్, ఎస్సీ డిపార్ట్‌మెంట్ మల్కాజ్‌గిరి పార్లమెంట్ ఇన్‌చార్జి డాక్టర్ గడ్డం శ్రీనివాస్ డిమాండ్ చేశారు. ఈ మేరకు జిల్లా కాంగ్రెస్ నాయకులతో కలిసి జవహర్‌నగర్ పోలీస్ స్టేషన్‌లో ఫిర్యాదు చేశారు. ఘటనపై సమగ్ర విచారణ జరిపి, బాధ్యులపై ఎస్సీ, ఎస్టీ అట్రాసిటీ చట్టం కింద కేసులు నమోదు చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో జిల్లా ప్రధాన కార్యదర్శి మంద భాస్కర్, ఓబీసీ విభాగం చైర్మన్ పసుపులేటి వీరభాస్కరరావు, జిల్లా కన్వీనర్ మొగిలిపాక వెంకటేష్, సీనియర్ నాయకులు దేవేందర్‌రెడ్డి, దేవేందర్, గండి సునీత, జులేకా బేగం, కవిత, లావణ్య, రేణుక, హారిక, మొగిలిపాక రమేష్, ఎంఆర్‌పీఎస్ నాయకులు మల్లేల మహేందర్, దాసరపు అనిల్, సత్యనారాయణ, సుంకర శ్రీనివాస్‌రావు తదితరులు పాల్గొన్నారు.

# మట్టి వినాయకులను ప్రతిష్ఠిద్దాం.. పర్యావరణాన్ని కాపాడుదాం

**టీపీసీసీ సభ్యుడు డా.టి.రితిక్‌రెడ్డి.**






ఆదాబ్ సైబరాబాద్, పరిగి, పర్యావరణ పరిరక్షణలో భాగంగా పరిగి పట్టణంలోని ఎమ్మెల్యే డా.టి.రామ్మోహన్‌రెడ్డి నివాసంలో శ్రీమతి తమ్మన్నగారి ఉమా రామ్మోహన్‌రెడ్డి ఆధ్వర్యంలో మట్టి వినాయకుల పంపిణీ కార్యక్రమం నిర్వహించారు. ఉమా రామ్మోహన్‌రెడ్డి, టీపీసీసీ సభ్యుడు డా.టి.రితిక్‌రెడ్డి, స్థానిక నాయకులతో కలిసి ప్రజలకు మట్టి వినాయకులను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా డా.టి.రితిక్‌రెడ్డి మాట్లాడుతూ పర్యావరణ పరిరక్షణ, కాలుష్య నివారణ కోసం ప్రతి ఒక్కరూ మట్టి వినాయకులను ప్రతిష్ఠించి పూజించాలని కోరారు. మట్టి విగ్రహాల వినియోగంతో పర్యావరణాన్ని కాపాడటంతో పాటు సంప్రదాయాలను పరిరక్షించవచ్చని పేర్కొన్నారు.

# చింతల్‌లో గణేష్ ఆగమన్ వేడుకలు

**ఘనంగా నిర్వహించిన శ్రీకాంత్ గౌడ్ మిత్రబృందం**





ఆదాబ్ సైబరాబాద్, చింతల్: వినాయక చవితి సందర్భంగా చింతల్‌లో గణేష్ ఆగమన్ కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు. మేడ్చల్ కాంగ్రెస్ పార్టీ ఉపాధ్యక్షుడు శ్రీకాంత్ గౌడ్, ఆయన మిత్రబృందం ఆధ్వర్యంలో నిర్వహించిన ఈ కార్యక్రమానికి మాజీ టీపీసీసీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి నర్సారెడ్డి భూపతిరెడ్డి ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా గణనాథుడికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. భక్తులు, కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు పెద్ద సంఖ్యలో పాల్గొని గణేష్ ఆగమన్ వేడుకల్లో ఉత్సాహంగా పాల్గొన్నారు. ప్రజలంతా వినాయక చవితిని భక్తిశ్రద్ధలతో, ప్రశాంత వాతావరణంలో జరుపుకోవాలని భూపతిరెడ్డి ఆకాంక్షించారు. కార్యక్రమంలో సీనియర్ కాంగ్రెస్ నాయకుడు ఖాజా భాయ్, జిల్లా ఎస్సీ సెల్ చైర్మన్ కావలి చంద్రయ్య, రంగారెడ్డినగర్ డివిజన్ అధ్యక్షుడు జలీల్ ఖాన్, గణేష్‌నగర్ డివిజన్ అధ్యక్షుడు ఇరుగు రాధాకృష్ణ, దుండిగల్ డివిజన్ అధ్యక్షుడు జక్కుల మల్లేష్ యాదవ్, పద్మనగర్ డివిజన్ అధ్యక్షుడు గడ్డం రాజేందర్‌రెడ్డి, నిజాంపేట్ డివిజన్ అధ్యక్షుడు కోటపాటి మురళి, బండారి లేఅవుట్ డివిజన్ అధ్యక్షుడు వాసు వరగాని, జిల్లా కాంగ్రెస్ అధికార ప్రతినిధి గడ్డమీది భరత్ గౌడ్, కుత్బుల్లాపూర్ నియోజకవర్గ ఎస్సీ సెల్ అధ్యక్షుడు బొట్ల విజయ్‌కుమార్, యువజన కాంగ్రెస్ నాయకులు మాదిరెడ్డి అరుణ్‌రెడ్డి, బత్తుల చిరంజీవి తదితరులు పాల్గొన్నారు.

# "ఎమ్మెల్యే వచ్చేదాకా కదిలేది లేదు"

**పరిగి బస్టాండ్ ఎదుట కాడ్లాపూర్ రైతుల ఆందోళన.**
**బీజాపూర్ హైవేపై భారీగా ట్రాఫిక్ జామ్.**





ఆదాబ్ సైబరాబాద్, పరిగి, ఇండస్ట్రియల్ పార్క్ కోసం భూములు ఇచ్చారంటూ పరిగి ఎమ్మెల్యే డాక్టర్ టి. రామ్మోహన్‌రెడ్డి అసెంబ్లీలో చేసిన వ్యాఖ్యలపై కాడ్లాపూర్ రైతులు తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. శుక్రవారం అసెంబ్లీలో ఎమ్మెల్యే కాడ్లాపూర్, రాపోలు రైతులు ఇండస్ట్రియల్ పార్క్‌కు భూములు ఇచ్చారని పేర్కొన్నారని ఆరోపిస్తూ.. శనివారం పరిగి పట్టణంలోని బస్టాండ్ ఎదుట రైతులు ఆందోళనకు దిగారు. "మేము భూములు ఎప్పుడు ఇచ్చామో ఎమ్మెల్యే స్పష్టం చేయాలి" అంటూ రైతులు డిమాండ్ చేశారు. ఎమ్మెల్యే స్వయంగా వచ్చి తమకు సమాధానం చెప్పే వరకు అక్కడి నుంచి కదిలేది లేదని స్పష్టం చేశారు. ఎమ్మెల్యే తమ ముందుకు వచ్చి భూములకు సంబంధించిన వాస్తవాలను వెల్లడించాలని నినాదాలు చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యేకు వ్యతిరేకంగా నినాదాలు చేస్తూ రైతులు నిరసన చేపట్టడంతో బస్టాండ్ పరిసరాల్లో ఉద్రిక్త వాతావరణం నెలకొంది. రైతుల ఆందోళన కారణంగా బీజాపూర్ హైవేపై వాహనాలు భారీగా నిలిచిపోయి ట్రాఫిక్‌కు అంతరాయం ఏర్పడింది. పోలీసులు అక్కడికి చేరుకుని పరిస్థితిని పర్యవేక్షించారు. "ఇంకెన్ని రోజులు అబద్ధాలు మాట్లాడుతారు?" అంటూ రైతులు ఎమ్మెల్యేను ప్రశ్నించారు. తమ భూముల విషయంలో అసెంబ్లీలో చేసిన వ్యాఖ్యలను ఎమ్మెల్యే వెనక్కి తీసుకోవాలని, వాస్తవ పరిస్థితిని ప్రజలకు వివరించాలని వారు డిమాండ్ చేశారు.

# క్రీడల్లో రాణిస్తున్న యువతకు ప్రోత్సాహం అవసరం.

**విజేత క్రీడాకారులను అభినందించిన టీపీసీసీ సభ్యుడు డా.టి.రితిక్ రెడ్డి.**






ఆదాబ్ సైబరాబాద్, పరిగి, పరిగి పట్టణంలోని నంబర్ వన్ స్కూల్ గ్రౌండ్‌లో నిర్వహించిన జోనల్ స్థాయి క్రికెట్, వాలీబాల్ పోటీల్లో విజేతలుగా నిలిచిన జట్లకు టీపీసీసీ సభ్యుడు, యువ నాయకుడు డా.టి. రితిక్ రెడ్డి బహుమతులు అందజేశారు. స్థానిక నాయకులు, ప్రజాప్రతినిధులతో కలిసి విజేత జట్లకు షీల్డులు, బహుమతులు అందించి క్రీడాకారులను అభినందించారు. ఈ సందర్భంగా డా.టి. రితిక్ రెడ్డి మాట్లాడుతూ.. క్రీడలు యువతలో క్రమశిక్షణ, నాయకత్వ లక్షణాలు, టీమ్ స్పిరిట్‌ను పెంపొందించడంతో పాటు ఆరోగ్యకరమైన జీవనశైలికి దోహదపడతాయని అన్నారు. గ్రామీణ, పట్టణ ప్రాంతాల్లో ప్రతిభ కలిగిన అనేక మంది క్రీడాకారులు ఉన్నారని, వారిలో దాగి ఉన్న ప్రతిభను వెలికితీసేందుకు మరిన్ని క్రీడా పోటీలు నిర్వహించాల్సిన అవసరం ఉందని పేర్కొన్నారు. క్రీడాకారులు క్రీడల్లో మరింతగా రాణించి పరిగి ప్రాంతానికి మంచి పేరు తీసుకురావాలని ఆయన ఆకాంక్షించారు. అనంతరం విజేత జట్ల క్రీడాకారులకు షీల్డులు, బహుమతులు అందజేసి అభినందించారు.

# 146వ సర్వేనెంబర్ కు సంబంధించిన భూభాగం పై ఆధారాలతో మీడియా ముందుకు వచ్చిన కామారం గ్రామ సర్పంచ్ కొర్నిబెల్లి సావిత్రి గ్రామపంచాయతీ ప్రజలు

**మీ భూభాగం మీకే మా భూభాగం జోలికి రావద్దు**



ఆదాబ్ సైబరాబాద్, ములుగు, ములుగు జిల్లాలోని తాడ్వాయి మండలంశ్రీ కామారం146వ సర్వే నంబర్‌కు సంబంధించిన భూభాగంపై ఆధారాలతో మీడియా ముందుకు వచ్చిన కామారం గ్రామ సర్పంచ్ కొర్నిబెల్లి సావిత్రి గ్రామ పంచాయతీ ప్రజలు146వ సర్వే ప్రకారం తమ భూభాగానికి సంబంధించిన పూర్తి ఆధారాలు తమ వద్ద ఉన్నాయని, వాటితోనే మీడియా ముందు వాస్తవాలను వివరించినట్లు కామారం గ్రామ సర్పంచ్ కోర్నబెల్లి సావిత్రి తెలిపారు 2020 నాటి నుంచి ఈ భూభాగం కోసం తమ పోరాటం కొనసాగుతోందని, సమస్య పరిష్కారం కోసం ఎన్నోసార్లు అధికారుల దృష్టికి తీసుకెళ్లినట్లు గ్రామ ప్రజలు తెలిపారుఅలాగే బీఆర్ఎస్ పార్టీ తాడ్వాయి సర్పంచ్ వాస్తవాలను పూర్తిగా తెలుసుకొని మాట్లాడాలని, పూర్తి సమాచారం లేకుండా కామారం గ్రామ భూభాగంపై వ్యాఖ్యలు చేయడం సరికాదని కామారం గ్రామ సర్పంచ్ కోర్నబెల్లి సావిత్రి గ్రామ ప్రజలు అన్నారు మా భూభాగం జోలికి రావద్దు ఆధారాలు మా వద్ద ఉన్నాయి వాస్తవాలు తెలుసుకొని మాట్లాడాలి అని వారు స్పష్టం చేశారు ఈ కార్యక్రమంలో కామారం గ్రామ పంచాయతీ ప్రజలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు

# చేవెళ్ల లో ఫెడ్‌బ్యాంక్ గోల్డ్ లోన్ శాఖ ప్రారంభం

**-మున్సిపల్ చైర్మన్ దేవర సమత వెంకట్‌రెడ్డి, వార్డ్ కౌన్సిలర్ కాసుల రాము గౌడ్ చేతుల మీదగా ప్రారంభం**
**-రుణం పొందే వారికి గోల్డ్ లోన్ సేవలు నచ్చాలి**
**-ప్రజలకు అత్యవసర సమయంలో సులభంగా రుణ సదుపాయం అందించాలి**





ఆదాబ్ సైబరాబాద్ చేవెళ్ల...రంగారెడ్డి జిల్లా చేవెళ్ల మున్సిపల్ కేంద్రంలోని 13 వ వార్డులో నూతనంగా ఏర్పాటుచేసిన ఫెడ్‌బ్యాంక్ గోల్డ్ లోన్ శాఖను శనివారం మున్సిపల్ చైర్‌పర్సన్ దేవర సమత వెంకట్‌రెడ్డి ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. చేవెళ్ల మండల, మున్సిపల్ ప్రజలకు అత్యవసర సమయంలో సులభంగా రుణ సదుపాయం పొందేలా ఈ శాఖ సేవలు అందించాలని సూచించారు. బంగారం తాకట్టు పెట్టి రుణం పొందే వారికి గోల్డ్ లోన్ సేవలు ఎంతో ఉపయోగకరంగా ఉండాలని అన్నారు. చేవెళ్లలో ఫెడ్‌బ్యాంక్ 43వ శాఖ, దేశవ్యాప్తంగా 767వ శాఖగా ఏర్పాటు చేసినట్లు బ్యాంకు అధికారులు తెలిపారు. త్వరలో పరిగి, తాండూర్, షాద్‌నగర్, వికారాబాద్‌లో శాఖలను విస్తరించనున్నట్లు వారన్నారు. ఈ కార్యక్రమంలో... జోనల్ మేనేజర్ దేవేందర్ వ్యాస్, రీజినల్ మేనేజర్ డీఎన్ఎస్ స్వామి, ఏఆర్ఎం గంగా ప్రసాద్, బ్రాంచ్ మేనేజర్ బి.అరవింద్‌రెడ్డి, వైస్ చైర్మన్ కాసుల రాముగౌడ్, కౌన్సిలర్లు శైలజ ఆగి రెడ్డి, మద్దెల శ్రీనివాస్, టేకులపల్లి శ్రీనివాస్ యాదవ్, భవన యజమాని ఉడత రఘు దంపతులు, సిబ్బంది అరుణ్, శ్రావణ్ తదితరులు పాల్గొన్నారు.

# లెనిన్ నగర్‌లో సీసీ రోడ్లకు శంకుస్థాపన



**రూ.54 లక్షలతో పనులు..**
**కూన శ్రీశైలం గౌడ్**



ఆదాబ్ సైబరాబాద్, కుత్బుల్లాపూర్: రోడా మేస్త్రి నగర్ డివిజన్ పరిధిలోని లెనిన్ నగర్‌లో రూ.54 లక్షలతో చేపట్టనున్న అంతర్గత సీసీ రోడ్ల నిర్మాణ పనులకు కుత్బుల్లాపూర్ మాజీ ఎమ్మెల్యే కూన శ్రీశైలం గౌడ్ శంకుస్థాపన చేశారు. స్థానిక నాయకులు, ప్రజల సమక్షంలో పనులను ప్రారంభించారు. ఈ సందర్భంగా కూన శ్రీశైలం గౌడ్ మాట్లాడుతూ.. నియోజకవర్గంలో ప్రజలకు మెరుగైన మౌలిక వసతులు కల్పించడమే లక్ష్యంగా అభివృద్ధి పనులు చేపడుతున్నట్లు తెలిపారు. కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత నియోజకవర్గవ్యాప్తంగా సుమారు రూ.50 కోట్లతో సీసీ రోడ్ల నిర్మాణ పనులకు నిధులు మంజూరయ్యాయని చెప్పారు. ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాలతో పేద, మధ్యతరగతి కుటుంబాలకు ప్రయోజనం కలుగుతోందన్నారు. ఉచిత విద్యుత్, మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం, సన్నబియ్యం పంపిణీ వంటి పథకాలు ప్రజలకు ఉపయోగపడుతున్నాయని పేర్కొన్నారు. కుత్బుల్లాపూర్ నియోజకవర్గంలో రోడ్ల నిర్మాణానికి నిధులు మంజూరు చేయడంలో సహకరించిన జిల్లా ఇన్‌చార్జి మంత్రి శ్రీధర్‌బాబుకు కూన శ్రీశైలం గౌడ్ కృతజ్ఞతలు తెలిపారు. ప్రజలకు అవసరమైన మౌలిక వసతుల కల్పనకు నిరంతరం కృషి చేస్తామని అన్నారు. కార్యక్రమంలో మేడ్చల్ మల్కాజిగిరి డీసీసీ ఉపాధ్యక్షుడు కూన శ్రీనివాస్ గౌడ్, స్థానిక నాయకులు బుచ్చిరెడ్డి, రషీద్ బెగ్, డివిజన్ అధ్యక్షులు మధుసూదన్, రాజిరెడ్డి, రవీందర్‌రెడ్డి, రామ్ నర్సయ్య, సలీం, సాయిలు, రజాక్, నాగరాజు, రవిచారి, ఆదినారాయణ, ఉప్పల రవి, వెంకట్‌రాజు తదితరులు పాల్గొన్నారు.

TGTEL/26/A4985

# అనారోగ్య బాధితులకు సీఎంఆర్ఎఫ్ అండ

**రూ.3.32 లక్షల విలువైన చెక్కుల పంపిణీ చేసిన బండి రమేష్**



**ఆదాబ్ సైబరాబాద్, కూకట్‌పల్లి:** అనారోగ్యంతో బాధపడుతూ వైద్య ఖర్చులు భరించలేక ఆర్థిక ఇబ్బందులు ఎదుర్కొంటున్న పలువురికి ముఖ్యమంత్రి సహాయ నిధి(సీఎంఆర్ఎఫ్) ద్వారా ఆర్థిక సాయం అందింది. కూకట్‌పల్లి శ్రీ హేమదుర్గ భవన్‌లోని కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో శనివారం బండి రమేష్ లబ్ధిదారులకు చెక్కులను అందజేశారు.లబ్ధిదారుల విజ్ఞప్తిని ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి దృష్టికి తీసుకెళ్లి సీఎంఆర్ ఎఫ్ ద్వారా సాయం అందేలా బండి రమేష్ చొరవ తీసుకున్నట్లు తెలిపారు. ముఖ్యమంత్రి సహకారంతో మొత్తం రూ.3,32,500 విలువైన చెక్కులు మంజూరైనట్లు పేర్కొన్నారు.చెక్కులు అందుకున్న వారిలో పొట్టేటి గౌతమికి రూ.60 వేలు, గౌసియా బేగంకు రూ.50 వేలు, తమ్మిరి కృష్ణవేణికి రూ.60 వేలు, దేవుళ్ల నీలం రాజుకు రూ.60 వేలు, కడిపప్పుల్ ఫ్రాన్సిస్‌కు రూ.42,500, మండల చంద్రకళకు రూ.60 వేల చొప్పున చెక్కులు అందజేశారు.ఈ సందర్భంగా లబ్ధిదారులు ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డికి, తమ సమస్యను పరిష్కరించేందుకు చొరవ చూపిన బండి రమేష్‌కు కృతజ్ఞతలు తెలిపారు. కష్టకాలంలో ఆర్థికంగా అండగా నిలిచినందుకు ధన్యవాదాలు చెప్పారు.కార్యక్రమంలో లక్ష్మయ్య, నాగార్జున, శివచౌదరి, నలినీకాంత్, వరుణ్, జహంగీర్, సజ్జన్, సంధ్య, జోజమ్మ, కల్పన, రజిని, మారుతి తదితరులు పాల్గొన్నారు.

# నెల రోజులుగా డ్రైనేజీ లీకేజీ

**అధికారులు వెంటనే స్పందించాలని వీరారెడ్డి నరేందర్‌రెడ్డి డిమాండ్**





**ఆదాబ్ సైబరాబాద్, జీడిమెట్ల:** జీడిమెట్ల మీనాక్షి కాలనీ, అంగడిపేట రోడ్డులోని వైన్‌షాప్ సమీపంలో డ్రైనేజీ లీకేజీతో స్థానికులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. నెల రోజులుగా మురుగునీరు రోడ్డుపై ప్రవహిస్తున్నా అధికారులు పట్టించుకోవడం లేదని స్థానికులు ఆవేదన వ్యక్తం చేశారు.సమస్యను స్థానికులు బీఆర్ఎస్ సీనియర్ నాయకుడు వీరారెడ్డి నరేందర్‌రెడ్డి దృష్టికి తీసుకెళ్లారు. దీంతో ఆయన సంఘటనా స్థలాన్ని పరిశీలించి పరిస్థితిని తెలుసుకున్నారు. అనంతరం సంబంధిత జలమండలి అధికారులకు ఫిర్యాదు చేసి డ్రైనేజీ లీకేజీని వెంటనే మరమ్మతు చేయాలని కోరారు.నెల రోజులుగా సమస్య కొనసాగుతుండటంతో మురుగునీరు రోడ్డుపై నిలిచి స్థానికులు, వాహనదారులు ఇబ్బందులు పడుతున్నారని నరేందర్‌రెడ్డి తెలిపారు. అధికారులు తక్షణమే స్పందించి లీకేజీని అరికట్టి శాశ్వత పరిష్కారం చూపాలని డిమాండ్ చేశారు. ప్రజా సమస్యల పరిష్కారానికి నిరంతరం అందుబాటులో ఉంటామని పేర్కొన్నారు.

# పెన్షన్ల దరఖాస్తు గడువు తేదీ పెంచాలి సిపిఐ డిమాండ్

**కామవరపుకోట, సెప్టెంబర్ 11,**
కూటమి ప్రభుత్వం చేపట్టిన ఎన్టీఆర్ భరోసా పెన్షన్ల దరఖాస్తు గడువు తేదీని పెంచాలని కామవరపుకోట సిపిఐ నాయకులు టీవీఎస్ రాజు డిమాండ్ చేశారు. సచివాలయ సిబ్బంది అందుబాటులో లేకపోవడంతో దరఖాస్తుదారులు సచివాలయానికి వెళ్లి వెనక్కి వస్తున్నారని, ఈ నెలాఖరు వరకు కూడా గడువు పెంచాలని సిపిఐ తరఫున డిమాండ్ చేస్తున్నట్లు పేర్కొన్నారు. దరఖాస్తుదారులకు ఆదివారం పండగ రూపంలో రెండు రోజులు వృధా అయ్యాయని ఈ నెలాఖరు వరకు పెంచాలన్నారు. దీంతోపాటు సచివాలయ ఉద్యోగులు ఎన్నికల కార్యక్రమాల నిర్వహణ అంటూ సచివాలయం వద్ద ఉండటం లేదని, డిజిటల్ అసిస్టెంట్లు సచివాలయాల్లో అందుబాటులో ఉండేలా అధికారులు చర్యలు తీసుకోవాలని సూచించారు. అర్హత కలిగిన ప్రతి ఒక్కరికి కూడా పెన్షన్ మంజూరు చేయాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేస్తున్నామన్నారు. అలాగే ఎన్నికల హామీలలో భాగంగా బీసీ ఎస్సీ ఎస్టీ మైనార్టీలకు 50 సంవత్సరాలకే పెన్షన్ ఇస్తానన్న ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ వాగ్దానాలను అమలు పరచాలన్నారు. అలాగే పెన్షన్ల దరఖాస్తు కోసం కుల ధ్రువీకరణ పత్రం అడుగుతున్నారని, వయసు మాత్రమే పరిగణలోకి తీసుకుని పెన్షన్ అందజేయడానికి అర్హతే ప్రామాణికంగా అందించాలన్నారు. ప్రభుత్వంలో భాగస్వాములైన అంగన్వాడి ఆశ వర్కర్లకు సైతం ప్రభుత్వ ఉద్యోగులుగా గుర్తించి పెన్షన్ పొందే అర్హత లేదని అనటం విడ్డూరంగా ఉందన్నారు. పదివేల రూపాయల ఉద్యోగస్తులు సైతం ప్రభుత్వ ఉద్యోగులుగా చూపిస్తూ ప్రభుత్వ పథకాలు అందకుండా చేయటం దారుణం అన్నారు. కులాలకు, మతాలకు అతీతంగా 50 సంవత్సరాల వయసు కలిగిన ప్రతి ఒక్కరికి కూడా పెన్షన్ మంజూరు చేయాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో సిపిఐ నాయకులు, గుద్దేటి సత్యనారాయణ తదితరులు పాల్గొన్నారు.

# ఆధ్యాత్మిక భావనలతో వినాయక చవితి నిర్వహించుకోవాలి: సిఐ సుభాష్

**ఏలూరు జిల్లా, కామవరపుకోట మండలం, సెప్టెంబర్ 12,**
ఆధ్యాత్మిక భావనలతో వినాయక చవితి నిర్వహించుకోవాలనీ జంగారెడ్డిగూడెం సిఐ సుభాష్ సూచించారు. శనివారం సాయంత్రం కామవరపుకోట మండలం తడికలపూడి శివాలయం వద్ద జంగారెడ్డిగూడెం సీఐ సుభాష్ ఆధ్వర్యంలో గణేష్ ఉత్సవాలపై అవగాహన కార్యక్రమాన్ని మండలంలోని ఉత్సవ కమిటీ సభ్యులతో నిర్వహించారు. ఈ సందర్భంగా సీఐ సుభాష్ మాట్లాడుతూ విగ్రహాల ఏర్పాట్లు, నిమజ్జనం, కార్యక్రమాలు వివరాలను ఆన్లైన్లో పొందుపరచడంతో పాటు పోలీసువారికి సమాచారం అందించాలన్నారు.

# గోదావరి పుష్కరాలకు పటిష్ఠ ఏర్పాట్లు చేయాలి: డీజీపీ

**రాజమహేంద్రవరం, సెప్టెంబర్ 12 :** వచ్చే ఏడాది జరగనున్న గోదావరి పుష్కరాల ఏర్పాట్లపై ఆంధ్రప్రదేశ్ డీజీపీ హరీశ్ కుమార్ గుప్తా (ం) రాజమహేంద్రవరంలో సమీక్షా సమావేశం నిర్వహించారు. భక్తుల కు ఎలాంటి అసౌకర్యం కలగకుండా నిర్వహించేందుకు పటిష్ఠమైన ముందస్తు ప్రణాళికలు సిద్ధం చేయాలని ఆదేశించారు.

# పనితీరే ప్రామాణికం.. గెలుపే లక్ష్యం : పంచుమర్తి అనురాధ

- **స్థానిక ఎన్నికల్లో కూటమి జెండా ఎగరాలి**
- **ఎమ్మెల్యే రోషన్ కుమార్**
- **ఆర్కే ఫంక్షన్ హాల్ లో టీడీపీ కీలక భేటీ**



**చింతలపూడి, సెప్టెంబర్ 12 :**
చింతలపూడి పట్టణంలోని ఆర్కే ఫంక్షన్ హాల్ లో శనివారం చింతలపూడి నియోజకవర్గ ఎమ్మెల్యే సొంగా రోషన్ కుమార్ అధ్యక్షతన స్థానిక సంస్థల ఎన్నికల సన్నాహక సమావేశం ఘనంగా జరిగింది. ఈ సమావేశానికి ముఖ్య అతిథిగా ఏలూరు జిల్లా ఎన్నికల అబ్జర్వర్ పసుమర్తి అనురాధ హాజరయ్యారు.ఈ కార్యక్రమాన్ని ఉద్దేశించి పంచుమర్తి అనురాధ మాట్లాడుతూ రాబోయే స్థానిక సంస్థల ఎన్నికల్లో చింతలపూడి నియోజకవర్గంలోని నాలుగు మండలాల్లో కూటమి అభ్యర్థులను 100 శాతం గెలిపించడమే లక్ష్యంగా ప్రతి ఒక్కరు పనిచేయాలన్నారు. అభ్యర్థుల ఎంపికలో పనితీరు, పార్టీకి చేసిన సేవలే ప్రామాణికమని స్పష్టం చేశారు. రిజర్వేషన్లు ఖరారైన వెంటనే అభ్యర్థుల ఎంపిక ప్రక్రియను పూర్తి చేస్తామన్నారు. అత్య రాజకీయాలకు అడ్రస్ గా మారిన వైసీపీ కొన్ని అరాచక శక్తులను వెంటబెట్టుకుని తప్పుడు ప్రసారాలు చేస్తోందని, డీఎస్సీ ఉపాధ్యాయులను కూడా కించపరిచే విధంగా సోషల్ మీడియాలో తప్పుడు ప్రచారం చేస్తోందని మండిపడ్డారు. ప్రతి టీడీపీ కార్యకర్త, నాయకుడు వైసీపీ అసత్య ప్రచారాలను తిప్పికొట్టేలా పనిచేయాలని పిలుపునిచ్చారు.ఎమ్మెల్యే సొంగా రోషన్ కుమార్ మాట్లాడుతూ 2029 సార్వత్రిక ఎన్నికలకు ఈ స్థానిక ఎన్నికలే పునాది అని అన్నారు. కూటమి పార్టీల మధ్య , విభేదాలను పక్కనపెట్టి ప్రతి కార్యకర్త సైనికుడిలా పనిచేయాలని పిలుపునిచ్చారు. గ్రూపు రాజకీయాలకు ముగింపు పలకాలని, అధికారంలోకి వచ్చిన నాటి నుంచి నేటి వరకు మనం నియోజకవర్గంలో చేస్తున్న అభివృద్ధిని, ప్రభుత్వం చేస్తున్న సంక్షేమాన్ని ప్రజల్లోకి బలంగా తీసుకువెళ్లాలని, రానున్న ఎన్నికల్లో ప్రతి ఒక్కరికి తెలిసేలా పనిచేయాలని సూచించారు. ఏలూరు జిల్లా టీడీపీ అధ్యక్షులు బడేటి రాధా కృష్ణయ్య మాట్లాడుతూ జిల్లా వ్యాప్తంగా కూటమికి అనుకూలమైన వాతావరణం ఉందని, ముఖ్యంగా చింతలపూడి నియోజకవర్గంలో నాలుగు మండలాల్లోనూ కూటమి జెండా ఎగరడం ఖాయమన్నారు. ప్రతి బూత్ నుంచి పార్టీని బలోపేతం చేయాలని, బూత్ కమిటీలను పటిష్టం చేస్తే విజయం మనదేనని అన్నారు. రాష్ట్ర ఆప్కాబ్ చైర్మన్ గన్ని వీరాంజనేయులు మాట్లాడుతూ...గత ప్రభుత్వంలో నిర్వీర్యమైన సహకార వ్యవస్థను కూటమి ప్రభుత్వం తిరిగి గాడిలో పెడుతోందని, రైతులకు అండగా నిలబడుతోందని అన్నారు. రాబోయే స్థానిక ఎన్నికల్లో రైతులు, సహకార సంఘాల సభ్యులంతా కూటమికే అండగా నిలవాలని కోరారు.నియోజకవర్గ పరిశీలకులు రావి వెంకటేశ్వరరావు మాట్లాడుతూ. నియోజకవర్గంలోని ప్రతి గ్రామంలో కూటమి బలంగా ఉందని, అభ్యర్థుల ఎంపికలో కూటమి నేతలందరి అభిప్రాయాలను పరిగణనలోకి తీసుకుని గెలుపు గుర్రాలకే టికెట్లు ఇస్తామని హామీ ఇచ్చారు.
రాష్ట్ర అధికార ప్రతినిధి శ్యామ్ చంద్ర శేషు మాట్లాడుతూ చంద్రబాబు నాయుడు గారి నాయకత్వంలో రాష్ట్రం అభివృద్ధి పథంలో దూసుకుపోతోందని, ఈ అభివృద్ధిని చూసి ఓర్వలేక వైసీపీ దుష్ప్రచారం చేస్తోందని, అలాంటి ప్రచారాన్ని కార్యకర్తలు దీటుగా తిప్పికొట్టాలన్నారు.మాజీ ఎమ్మెల్యే మురళి మాట్లాడుతూ... ఈ స్థానిక ఎన్నికలు నియోజకవర్గ భవిష్యత్తును నిర్ణయిస్తాయని, అనుభవజ్ఞులైన నాయకులు, యువత సమన్వయంతో పనిచేసి కూటమి విజయానికి కృషి చేయాలన్నారు.జిల్లా ప్రధాన కార్యదర్శి జగ్గవరపు ముత్తారెడ్డి మాట్లాడుతూ. బూత్ స్థాయి నుంచి నియోజకవర్గ స్థాయి వరకు పార్టీ యంత్రాంగం సిద్ధంగా ఉందని, నాలుగు మండలాల్లో ఏకగ్రీవాలపై ప్రత్యేక దృష్టి పెట్టి, కూటమి అభ్యర్థులను అత్యధిక మెజారిటీతో గెలిపించాలని పిలుపునిచ్చారు.
ముందుగా ఈ కార్యక్రమంలో హాజరైన వారందరూ వారి యొక్క పేర్లు రిజిస్టర్ చేసుకుని లోపలికి రావడం జరిగింది, కార్యక్రమం ఆద్యంతం చాలా క్రమశిక్షణ గా జరిగింది,
ఈ కార్యక్రమంలో మండల మరియు పట్టణ తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు- గ్రామ పార్టీ అధ్యక్షులు
- క్లస్టర్, యూనిట్, బూత్ ఇన్‌చార్జిలు
- కన్వీనర్లు, కో-కన్వీనర్లు
- అనుబంధ కమిటీ సభ్యులు
- మాజీ ఎంపీపీలు, మాజీ జడ్పీటీసీలు, మాజీ ఎంపీటీసీలు
- తెలుగుదేశం పార్టీ మాజీ సర్పంచులు
- తెలుగుదేశం పార్టీలో గౌరవ పదవులు పొందిన వారందరూ
- నీటి సంఘాల అధ్యక్షులు, కార్యదర్శులు
- అగ్రికల్చర్ మార్కెట్ యార్డ్ డైరెక్టర్లు
- దేవాలయాల కమిటీల చైర్మన్లు, వైస్ చైర్మన్లు మరియు డైరెక్టర్లు
- ఇతర గౌరవ పదవులు పొందిన వారందరూ- నామినేటెడ్ పదవులు పొందిన అందరూ పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

# జాతీయ లోక్ అదాలత్: 1,60,107 కేసుల పరిష్కారం

**అమీర్ హుస్సేన్... క్రైమ్ బ్యూరో చీఫ్**




**హైదరాబాద్:** హైదరాబాద్‌లోని నాంపల్లి సెషన్స్ డివిజన్ మరియు జిల్లా న్యాయ సేవా అధికార సంస్థ ఆధ్వర్యంలో లోక్ అదాలత్ కార్యక్రమం విజయవంతంగా నిర్వహించబడింది. ఈ కార్యక్రమంలో, సంబంధిత పక్షాల మధ్య పరస్పర అంగీకారం ద్వారా వివిధ రకాల కేసులు పరిష్కరించబడ్డాయి.జాతీయ లోక్ అదాలత్ సందర్భంగా మొత్తం 1,60,107 కేసులు పరిష్కరించబడ్డాయి. ఇంత పెద్ద సంఖ్యలో కేసులు పరిష్కారం కావడం వల్ల అనేకమందికి సత్వర న్యాయం లభించడమే కాకుండా, సుదీర్ఘ న్యాయ ప్రక్రియలకు సంబంధించిన సమయం మరియు ఖర్చులు కూడా ఆదా అయ్యాయి.గౌరవనీయులైన ఇన్‌ఛార్జ్ సెషన్స్ జడ్జి శ్రీమతి ఎం.ఎస్.ఎం. అర్చన కుమారి ముఖ్య అతిథిగా హాజరై, సంబంధిత వ్యక్తులకు పరిష్కార ఉత్తర్వులను (అవార్డులను) అందజేశారు.రాజీకి అనువైన పెండింగ్ కేసులను గుర్తించడం, సంబంధిత పక్షాలతో చర్చలు జరపడం మరియు పరస్పర అంగీకారం ఆధారంగా పరిష్కారాలను సులభతరం చేయడంలో న్యాయమూర్తులు, న్యాయవాదులు మరియు సంబంధిత అధికారులు ఎంతో కృషి చేశారు.లోక్ అదాలత్ ప్రక్రియ కేసుల సత్వర పరిష్కారానికి దోహదపడిందని, దీనివల్ల ప్రజలకు సమయం మరియు న్యాయపరమైన ఖర్చులు ఆదా అవ్వడమే కాకుండా, వివాదాలు స్నేహపూర్వకంగా పరిష్కరించబడ్డాయని అధికారులు పేర్కొన్నారు.సమాజంలోని పేద మరియు బలహీన వర్గాలకు చెందిన అర్హులైన వ్యక్తులకు న్యాయ సేవా అధికార సంస్థ ద్వారా ఉచిత న్యాయ సహాయం అందుబాటులో ఉందని వారు తెలిపారు. తమ న్యాయపరమైన సమస్యలను పరిష్కరించుకోవడానికి న్యాయ సేవా అధికార సంస్థను సంప్రదించాలని ప్రజలకు సూచించారు. ఈ కార్యక్రమంలో పరిష్కరించబడిన కేసులకు సంబంధించిన ఉత్తర్వులను సంబంధిత వ్యక్తులకు అందజేశారు. తమ కేసులు త్వరగా పరిష్కారం కావడం పట్ల లబ్ధిదారులు సంతృప్తి వ్యక్తం చేశారు. సందర్భంగా గౌరవనీయులైన ఇన్‌ఛార్జ్ సెషన్స్ జడ్జి శ్రీమతి ఎం.ఎస్.ఎం. అర్చన కుమారి మాట్లాడుతూ, లోక్ అదాలత్ స్నేహపూర్వక వాతావరణంలో కేసుల సత్వర పరిష్కారానికి వీలు కల్పిస్తుందని, తద్వారా సంబంధిత పక్షాలకు సమయం మరియు డబ్బు ఆదా అవుతాయని పేర్కొన్నారు. పరస్పర అంగీకారం ద్వారా వివాదాలను పరిష్కరించుకోవడానికి లోక్ అదాలత్‌ను సద్వినియోగం చేసుకోవాలని ఆమె ప్రజలకు పిలుపునిచ్చారు.జిల్లా న్యాయసేవా అధికార సంస్థ (నాంపల్లి సెషన్స్ డివిజన్) కార్యదర్శి శ్రీమతి ఈ. శ్రీదేవి ఈ సమావేశానికి అధ్యక్షత వహించి ప్రసంగించారు. ఆమె లోక్ అదాలత్ ప్రాముఖ్యతను మరియు ప్రజలకు అందుబాటులో ఉన్న న్యాయ సేవలను వివరించారు. రాజీ మార్గం ద్వారా కేసులను పరిష్కరించుకోవడం వల్ల సమయం మరియు డబ్బు ఆదా అవ్వడమే కాకుండా, రెండు పక్షాలకు సంతృప్తికరమైన ఫలితం లభిస్తుందని ఆమె పేర్కొన్నారు. అర్హులైన వ్యక్తులు ఉచిత న్యాయ సహాయ సేవలను వినియోగించుకోవాలని కూడా ఆమె ప్రోత్సహించారుఈ కార్యక్రమంలో శ్రీ జె. విక్రమ్ (4వ మెట్రోపాలిటన్ సెషన్స్ జడ్జి), శ్రీ ఎం. శ్రీనివాస్ (అదనపు పోలీస్ కమిషనర్, హైదరాబాద్), శ్రీ ఇ. రామ్ రెడ్డి (అసిస్టెంట్ డైరెక్టర్ ఆఫ్ ప్రాసిక్యూషన్స్, హైదరాబాద్), శ్రీ ఆర్. బలరాజ్ గౌడ్ (అధ్యక్షులు, వీజదీ నాంపల్లి) మరియు శ్రీమతి ఇ. శ్రీదేవి (కార్యదర్శి, జిల్లా న్యాయ సేవా ప్రాధికార సంస్థ, సెషన్స్ విభాగం నాంపల్లి, హైదరాబాద్) పాల్గొన్నారు.

# జాతీయ లోక్ అదాలత్‌లో కేసు పరిష్కారానికి అవార్డుల పంపిణీ

**అమీర్ హుస్సేన్, క్రైమ్ బ్యూరో చీఫ్**

**హైదరాబాద్:** జిల్లా న్యాయ సేవల ప్రాధికార సంస్థ (డీఎల్ఎస్ఏ) మరియు నాంపల్లి, హైదరాబాద్ సెషన్స్ డివిజన్ ఆధ్వర్యంలో నిర్వహించిన జాతీయ లోక్ అదాలత్ కార్యక్రమం విజయవంతంగా జరిగింది. ఈ కార్యక్రమంలో, సంబంధిత పక్షాల మధ్య పరస్పర అంగీకారంతో వివిధ రకాల కేసులు పరిష్కరించబడ్డాయి.గౌరవనీయ ఇన్‌చార్జ్ సెషన్స్ జడ్జి శ్రీమతి ఎం.ఎస్.ఎం. అర్చన కుమారి గారు ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరయ్యారు. కేసులు పరిష్కరించబడిన సంబంధిత వాదులకు ఆమె లోక్ అదాలత్ అవార్డులను (పరిష్కార ఉత్తర్వులను) పంపిణీ చేశారు.జాతీయ లోక్ అదాలత్ సన్నాహకంలో భాగంగా, న్యాయమూర్తులు, న్యాయవాదులు మరియు అధికారులు సామరస్యపూర్వక పరిష్కారానికి అనువైన పెండింగ్ కేసులను గుర్తించడానికి, వాదులతో చర్చలు జరపడానికి మరియు పరస్పర అంగీకారం ఆధారంగా పరిష్కారాలను సులభతరం చేయడానికి శ్రద్ధగా పనిచేశారు.లోక్ అదాలత్ ద్వారా కేసులను పరిష్కరించడం వల్ల వ్యాజ్యదారులకు

# వినాయక చవితి వేడుకల్లో బ్యాడ్మింటన్ సందడి

**హైదర్‌నగర్‌లో హోరాహోరీగా పోటీలు.. విజేతగా చందు నరహరి**



**ఆదాబ్ సైబరాబాద్, హైదర్‌నగర్ :** వినాయక చవితి పర్వదినాన్ని పురస్కరించుకుని హైదర్‌నగర్ డివిజన్‌లోని ఎస్ఎల్‌వి ప్రో బ్యాడ్మింటన్ అకాడమీలో శనివారం బ్యాడ్మింటన్ పోటీలు ఉత్సాహంగా నిర్వహించారు. స్థానిక క్రీడాకారులు, అకాడమీ సభ్యులు పెద్ద సంఖ్యలో పాల్గొని పోటీల్లో తమ ప్రతిభను చాటుకున్నారు.వివిధ విభాగాల్లో జరిగిన పోటీలు ఆద్యంతం ఉత్కంఠభరితంగా సాగాయి. ముఖ్యంగా ఫైనల్ మ్యాచ్ నువ్వా.. నేనా అన్నట్లుగా హోరాహోరీగా జరిగింది. చివరి పాయింట్ వరకు సాగిన పోరులో అద్భుతమైన ఆటతీరుతో చందు నరహరి విజేతగా నిలిచారు. అనంతరం నిర్వాహకులు చందు నరహరికి ప్రథమ బహుమతితో పాటు జ్ఞాపికను అందజేసి అభినందించారు ఈ సందర్భంగా నిర్వాహకులు మాట్లాడుతూ.. క్రీడలు శారీరక దృఢత్వంతో పాటు వ్యక్తుల మధ్య స్నేహభావం, ఐక్యతను పెంపొందిస్తాయని అన్నారు. పండుగల సందర్భంగా ఇలాంటి క్రీడా పోటీలు నిర్వహించడం ద్వారా యువతలో క్రీడాస్ఫూర్తిని పెంపొందించడంతో పాటు సమాజంలో సోదరభావాన్ని బలోపేతం చేయవచ్చున్నారు.కార్యక్రమంలో క్రీడా ప్రోత్సాహకులు విష్ణు యాదవ్, డాక్టర్ సురేందర్, అజయ్ చింతల, రామ్, నవీన్, ప్రవీణ్, ఆర్కే, సుధాకర్, సాయి, నరేష్, రమేష్,నాగరాజు యాదవ్, సురేంద్ర, దరియా, కిషోర్, బ్రహ్మారెడ్డి తదితరులు పాల్గొని విజేతలకు శుభాకాంక్షలు తెలిపారు.

# ఒకే నగరం, ఒకే పరిపాలన హైదరాబాద్‌కు క్యూర్-2026 చట్టం

**హైదరాబాద్:** హైదరాబాద్ మహా నగరంలో వేర్వేరు సంస్థలు, వ్యవస్థలతో అస్తవ్యస్తంగా మారిన పరిపాలనను చక్కదిద్దడమే లక్ష్యంగా క్యూర్(కోర్ అర్బన్ రీజియన్)-2026 బిల్లును ప్రభుత్వం శాసనసభలో ప్రవేశపె ట్టింది. ఒకే నగరం, ఒకే పరిపాలన, ఒకే చట్టం నినాదంతో ఈ బిల్లు రూపుదిద్దుకుంది. జీహెచ్ఎంసీ-1955 చట్టం స్థానంలో ప్రభుత్వం ఈ క్యూర్? బిల్లు-2026ను ప్రతిపాదించింది. ఔటర్ రింగ్ రోడ్డు లోపల ఉన్న జీహెచ్ఎంసీ, ఎంఎంసీ, సీఎంసీలకు ఈ చట్టం వర్తిస్తుంది. ఇందులో ఐదు భాగాలు, 43 చాప్టర్లు, 319 సెక్షన్లు, 9 షెడ్యూళ్లు ఉన్నాయి. సీఎం ఛైర్మన్‌గా క్యూర్ పరిధికి అత్యున్నత పరిపాలన మండలి, కార్యనిర్వాహక కమిటీ ఛైర్మన్‌గా పురపాలకశాఖ ముఖ్య కార్యదర్శి, మరో పది రకాల కమిటీలు ఈ చట్టంలో ఉంటాయి. జీహెచ్ఎంసీ చట్టంలో మాదిరి పరిపాలనలో నగర పాలక సంస్థనే పరిమితం చేయకుండా పోలీసు, హైడ్రా, జలమండలి వంటి ఇతర శాఖలను ఇందులో భాగస్వామ్యం చేసింది.అక్రమ నిర్మాణాలపై 4 రకాల చర్యలుఅక్రమ నిర్మాణాల కట్టడికి జరిమానా, కూల్చివేత, సీజ్ చేయడం, సౌకర్యాల నిలిపివేత అనే నాలుగు రకాల




చర్యలు ఇందులో ఉంటాయి. సెక్షన్ 94 ప్రకారం అనుమతిలేని భవన నిర్మాణాలు ఉంటే ఆస్తిపన్నుపై 100 శాతం నుంచి 300 శాతం జరిమానా పడుతుంది. భవనం వినియోగాన్ని మార్చినా ఫైన్ విధిస్తారు.మున్సిపల్ కార్పొరేషన్ కమిషనర్ నిర్ణయాలు, నోటీసులను 30 రోజుల్లో ప్రజలు సవాల్? చేయవచ్చు. ప్రభుత్వం క్యూర్ అప్పిలేట్ అథారిటీని కూడా ఏర్పాటు చేస్తుంది. ఛైర్‌పర్సన్, ఇద్దరి నుంచి నలుగురు పూర్తిస్థాయి సభ్యులతో సివిల్ కోర్టు అధికారాలతో ఈ అథారిటీ విధులు నిర్వహిస్తుంది. సభ్యులను ప్రభుత్వం, తెలంగాణ హైకోర్టు ప్రధాన న్యాయమూర్తి, పురపాలకశాఖ ముఖ్య కార్యదర్శితో కూడి సెలక్షన్ కమిటీ నియమిస్తుంది.డిజిటల్ గవర్నెన్స్‌క్యూర్ పరిధిలోని 3 కార్పొరేషన్లకు ఒకే వెబ్‌సైట్ లేదా మొబైల్ యాప్ ద్వారా పౌర సేవలను అందించాలని అన్నిరకాల పర్మిషన్లు, పన్ను, రుసుముల చెల్లింపునకు సదుపాయం కల్పించాలని రాష్ట్ర ప్రభుత్వం నిర్ణయించింది. భవిష్యత్తులో ఇతర ప్రభుత్వ శాఖల రుసుముల చెల్లింపు సదుపాయాన్ని కూడా క్యూర్ ఆన్?లైన్ పోర్టల్‌లో చేర్చాలన్నది ప్రతిపాదన.భవనాలకు గుర్తింపు సంఖ్యహైదరాబాద్?లోని అన్ని భవనాలకు ప్రాపర్టీ ఐడెంటిటీ కోడ్, అపార్ట్‌మెంట్ల విషయంలో ఫ్లాట్లకు సబ్ ఐడెంటిటీ కోడ్‌ను ఇవ్వాలన్నది బిల్లులోని ప్రతిపాదన. ఆయా గుర్తింపు సంఖ్యతో ప్రజలు తమ ఆస్తి వివరాలు, నీటి బిల్లు, దానికి సంబంధించిన పన్ను, కరెంటు బిల్లు, ఇతరత్రా ఛార్జీలను చెల్లించుకునే వెసులుబాటు కల్పిస్తారు.పన్నుపైనే సగం అభ్యంతరాలుక్యూర్ బిల్లుపై ప్రభుత్వం ఈ ఏడాది జులై 4వ తేదీ నుంచి 24వ తేదీ వరకు ప్రజల నుంచి అభ్యంతరాలు, అభిప్రాయాలు స్వీకరించింది. ఆన్‌లైన్‌లో 4,107, ఈ-మెయిల్‌కు 400 అభ్యంతరాలు వచ్చాయి. వాటిలో 2,465 ఫిర్యాదులు ఆస్తిపన్నును పెంచొద్దనే విషయం పైనే ఉన్నాయి. ఎంఐఎం పార్టీ నుంచి 18, బీజేపీ నుంచి ఐదు, ఎంపీ రఘునందన్‌రావు వ్యక్తిగతంగా ఆరు సూచనలు ఈ బిల్లులో చేశారు. వాటిల్లో కొన్ని సూచనలను పరిగణన లోకి తీసుకొని బిల్లులో అధికారులు మార్పులు చేశారు.నపు అధికారాలను కూడా కల్పిస్తోంది. సొంత పోలీస్? స్టేషన్? ఏర్పాటుతో కొన్ని నేరాలపై క్రిమినల్ కేసులను నమోదు చేసే అధికారం ఉంది. అగ్నిమాపక భద్రత చర్యలపై తనిఖీల నిర్వహణ, నిర్మాణ వ్యర్థాల డంపింగ్‌పై తనిఖీలు, ఇతరత్రా అధికారాలు హైడ్రాకు ఉంటాయి.

# మావోయిస్టు సభ్యురాలి కోసం 'ఇంటెలిజెన్స్' ఆరా



**అక్కన్నపేట(మెదక్):** సిద్దిపేట జిల్లా అక్కన్నపేట మండల కేంద్రానికి చెందిన మావోయిస్టు దండకారణ్య సభ్యురాలు కాశబోయిన స్వరూప గురించి హైదరాబాద్ నుంచి వచ్చిన ఇంటలిజెన్స్ అధికారులు ఆరా తీశారు. స్వరూప బంధువులు, గ్రామస్థులను కలిసి ఆమె ఎప్పుడు పార్టీలోకి వెళ్లింది..? వెళ్లినప్పుడు నుంచి ఎప్పుడైనా ఎవరితోనైనా మాట్లాడిందా..? గ్రామానికి వచ్చి కుటుంబ సభ్యులను కలిసిందా..? ఆమె గురించి ఇంకేమైనా సమాచారం మీకు తెలుసా..?బ్రతికి ఉందో.. మృతి చెందిందో అనే వివరాలను సేకరించారు. ఆమెకు చెందిన కూలిపోయిన ఇంటిని పరిశీలించారు. స్వరూప చిన్నతనంలోనే తల్లిదండ్రులు మరణించడంతో నానమ్మ,తాత దగ్గర పెరిగింది. నానమ్మ, తాత చనిపోగా ఆమె చెల్లి మాత్రమే ఉందని వివరాలను తెలుసుకున్నారు.అలాగే స్వరూప చదువుకున్న పాఠశాలలో ఆమెకు సంబంధించిన ఫోటోలు దొరుకుతాయేమోనని రికార్డులను వెతికారు. ఆమెకు సంబంధించిన వివరాలు దొరకకపోవడంతో తిరిగి వెళ్లిపోయారు. స్వరూప కేసు క్లోజ్ చేసేందుకే వారు వచ్చారని, దండకారణ్య సభ్యురాలుగా కాశబోయిన స్వరూప పనిచేస్తున్నప్పుడు ఆమెపై రెండు లక్షల రివార్డు ఉందని గతంలో పోలీసులు ప్రకటించారు. దీనికి సంబంధించి ఆమె కుటుంబ సభ్యులు ఎవరైనా ఉన్నారనే వివరాలు తెలుసుకునేందుకే ఇంటెలిజెన్స్ సీఐ మల్లికార్జున్ గౌడ్ బృందం వచ్చినట్లు సమాచారం.

# ర్కార్ ఖజానాలో డబ్బుల్లేవ్.. కానీ ఆ ఒక్క కంపెనీకే రూ.1400 కోట్ల కాంట్రాక్ట్



**హైదరాబాద్, సెప్టెంబర్ 12:**కాంగ్రెస్ సర్కార్ ఖజానాలో పైసల్లేవ్ అంటూనే సామాన్య కాంట్రాక్టర్లను పట్టించుకోకుండా బడా కాంట్రాక్టర్లను వత్తాసు పలుకుతుందని ఎంఐఎం ఎమ్మెల్యే అక్బరుద్దీన్ ఒవైసీ ఫైర్ అయ్యారు.అసెంబ్లీలో అక్బరుద్దీన్ ఒవైసీ మాట్లాడుతూ.. హైదరాబాద్‌లో అండర్‌గ్రౌండ్ కేబులింగ్ కోసం రూ.1400 కోట్ల కాంట్రాక్ట్ ఒక్కటే కంపెనీకి తమను ఇచ్చారు. ఆ కంపెనీ చాలా లక్కీ కంపెనీ.. అన్ని కాంట్రాక్టులు ఆ కంపెనీకే దొరుకుతాయన్నారు. ఆ కంపెనీ బీజేపీకి కూడా డబ్బులు ఇస్తుంది.. అందుకే ఆ కంపెనీ పేరు చెప్పడం లేదన్నారు. ఆ కంపెనీ మాకైతే డబ్బులు ఇయ్యలేదు.. ఫీజు రీయింబర్స్‌మెంట్ కోసం, రైతుల కోసం, ప్రజల కోసం అయితే సర్కార్ ఖజానాలో డబ్బుల్లేవ్.. డబ్బులేవ్ అని అంటారు..కానీ ఆ కాంట్రాక్టర్‌కు మాత్రం బరాబర్ బిల్లులు వస్తాయి.. కరెక్ట్ టైంకి డబ్బులు ఇస్తారని ఫైర్ అయ్యారు. ఆ కంపెనీకి కాంగ్రెస్ ప్రభుత్వం వచ్చాక ఎన్ని బిల్లులు విడుదల చేశారో =×లో అడిగినా ఇవ్వడం లేదు.. నేను కోర్టుకు వెళ్లాను. రూ.1400 కోట్ల కాంట్రాక్ట్ ఆ ఒక్క పెద్ద కంపెనీకే ఇచ్చే బదులు చిన్న చిన్న కాంట్రాక్టర్లకు ఇవ్వొచ్చు కదా.. వాళ్లు కూడా బతకాలి కదా అని అన్నారు.

# కాంగ్రెస్ నిర్లక్ష్యంతోనే రాష్ట్రంలో కరువు.. మాక్ అసెంబ్లీలో జగదీశ్‌రెడ్డి ధ్వజం

**హైదరాబాద్, సెప్టెంబర్ 12:** కాంగ్రెస్ ప్రభుత్వ నిర్లక్ష్యం కారణంగానే తెలంగాణలో కరువు పరిస్థితులు ఏర్పడ్డాయని మాజీ మంత్రి, బీఆర్ఎస్ నేత జగదీశ్‌రెడ్డి ఆరోపించారు. హైదరాబాద్‌లోని తెలంగాణ భవన్‌లో నిర్వహించిన బీఆర్ఎస్ మాక్ అసెంబ్లీలో మాట్లాడిన ఆయన.. ఉమ్మడి ఆంధ్రప్రదేశ్‌లో తెలంగాణకు నీటి విషయంలో అన్యాయం జరిగిందని, కాళేశ్వరం ప్రాజెక్టుతో రాష్ట్రంలోని సాగునీటి పరిస్థితులు గణనీయంగా మారాయని అన్నారు. పోతిరెడ్డిపాడు నుంచి శ్రీశైలం నీటిని అక్రమంగా తరలించారని విమర్శించారు. బీఆర్ఎస్ హయాంలో తెలంగాణలో రెండు కోట్ల ఎకరాలను సాగులోకి తీసుకొచ్చిన ఘనత కేసీఆర్‌దేనని జగదీశ్‌రెడ్డి అన్నారు. మిషన్ కాకతీయ ద్వారా చెరువులను నింపామని, మిషన్ భగీరథ ద్వారా ఇంటింటికీ మంచినీరు అందించిన ఘనత కూడా కేసీఆర్ ప్రభుత్వాని దేనని పేర్కొన్నారు.కాళేశ్వరం ప్రాజెక్టు ద్వారా ఉమ్మడి తొమ్మిది జిల్లాలకు నీరు అందిందని జగదీశ్‌రెడ్డి అన్నారు. మహబూబ్‌నగర్ మినహా




మిగిలిన ఉమ్మడి జిల్లాలకు కాళేశ్వరం నీళ్లు పారాయని పేర్కొన్నారు. సూర్యాపేట జిల్లాల్లో కాళేశ్వరం నీళ్లు పొంగిపొర్లాయని చెప్పారు.ఉమ్మడి నల్గొండ జిల్లాలో ఫ్లోరైడ్ సమస్యకు కాంగ్రెస్ ప్రభుత్వాలే కారణమని జగదీశ్‌రెడ్డి ఆరోపించారు. కేసీఆర్ అధికారంలోకి వచ్చిన తర్వాత ఫ్లోరైడ్‌ను తరిమికొట్టామని అన్నారు. కాళేశ్వరం ప్రాజెక్టు కాలువల నిర్వహణపైనా ఆయన కాంగ్రెస్ ప్రభుత్వాన్ని విమర్శించారు. కేసీఆర్ హయాంలో ఎడమ కాలువ గేట్లను తెరిచిన తర్వాత కుడి కాలువ గేట్లు తెరిచేవారని.. ప్రస్తుతం కుడి కాలువ గేట్లు తెరిచిన తర్వాత ఎడమ కాలువ గేట్లు తెరుస్తున్నారని అన్నారు.పోతిరెడ్డిపాడు నుంచి వెలుగొండ ద్వారా ఆంధ్రప్రదేశ్ అక్రమంగా నీటిని తరలించుకుపోతోందని జగదీశ్‌రెడ్డి ఆరోపించారు. కన్నెపల్లి నుంచి వేల క్యూసెక్కుల నీరు సముద్రంలో కలిసిందని, ఇప్పటికే 150 టీఎంసీల నీరు సముద్రంలో కలిసిందని పేర్కొన్నారు.కాంగ్రెస్ ప్రభుత్వ నిర్లక్ష్యం కారణంగానే రాష్ట్రంలో కరువు పరిస్థితులు ఏర్పడ్డాయని జగదీశ్‌రెడ్డి విమర్శించారు. కాగా, ఈ మాక్ అసెంబ్లీలో మాజీ మంత్రి తలసాని శ్రీనివాస్ యాదవ్ ముఖ్యమంత్రి పాత్ర పోషించారు. జహీరాబాద్ ఎమ్మెల్యే మాణిక్ రావు శాసన సభ స్పీకర్‌గా వ్యవహరించారు. ప్రజా సమస్యలపై బీఆర్ఎస్ సభ్యులు సభలో ప్లకార్డులు ప్రదర్శిస్తూ నిరసన తెలిపారు.

# హైదరాబాద్ ఎమ్మెల్యేలతో సిటీ డెవలప్‌మెంట్‌పై సమావేశం ఏర్పాటు చేయండి:

**హైదరాబాద్, సెప్టెంబర్ 12:** హైదరాబాద్‌ను గ్లోబల్ సిటీగా మార్చేందుకు ప్రభుత్వానికి తమ సంపూర్ణ మద్దతు ఉంటుందని గోషామహల్ ఎమ్మెల్యే రాజసింగ్ స్పష్టం చేశారు. శనివారం ఆయన అసెంబ్లీలో మాట్లాడారు. హైదరాబాద్ ఎమ్మెల్యేలతో సిటీ డెవలప్‌మెంట్‌పై సమావేశం ఏర్పాటు చేయాలని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి విజ్ఞప్తి చేశారు. ఈ అంశంపై గత ముఖ్యమంత్రిని కోరిన ఆయన సమావేశం పెట్టలేదని పెదవి విరిచారు.సిటీ డెవలప్‌మెంట్‌లో ఎమ్మెల్యేలకు బాధ్యత ఇవ్వాలని అభిప్రాయం వ్యక్తం చేశారు.. ఎమ్మెల్యేలకే నియోజక వర్గ సమస్యలు తెలుస్తాయని అన్నారు. గ్లోబల్ సిటీ కావాలంటే ప్రతి డివిజన్ సమస్యలు పరిష్కారం కావాల్సి ఉందన్నారు. సిటీలో రహదారులు చాలా వరకు డ్యామేజ్ ఉన్నాయని.. డ్రైనేజ్ సరిగా లేదు వాటి మీద కూడా దృష్టి పెట్టాల్సి ఉందని తెలిపారు. బస్తీల్లో సరఫరా అయ్యే మంచి నీటిలో డ్రైనేజ్ వాటర్ కలుస్తుందని ఆవేదన వ్యక్తం చేశారు.హైదరాబాద్ మూడు కార్పొరేషన్లు చేస్తున్నారని.. కానీ మంచి డెవలప్‌మెంట్ కావల్సి ఉందని పేర్కొన్నారు. ఈ మూడు కార్పొరేషన్లపై చర్చ జరగాలని ప్రభుత్వాన్ని కోరారు. కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడి రెండు ఏళ్ళు పూర్తయిందని.. ఇంకా 15 నెలల సమయం ఉందని గుర్తు



చేశారు. ఈ 15 నెలల్లో మూసీ డెవలప్‌మెంట్ అవుతుందా..? అంటూ సందేహం వ్యక్తం చేశారు. ఈ వర్క్ నిదానంగా జరుగుతుందని అన్నారు. నగరంలో దోమల బెడద విపరీతంగా ఉందని ఆందోళన వ్యక్తం చేశారు.20 శాతం ప్రాపర్టీ టాక్స్ పెంచి ప్రజల్ని ఇబ్బందులకు గురి చేస్తున్నాయంటూ ప్రభుత్వంపై మండిపడ్డారు. కాంగ్రెస్ ప్రభుత్వంలో ఎమ్మెల్యేలకు విలువ ఉందో? లేదో చర్చ జరగాలని డిమాండ్ చేశారు. గతంలో ఓ ఎమ్మెల్యే మీడియా ముందే అధికారులు విలువ ఇవ్వడం లేదని చెప్పారని గుర్తు చేశారు. అధికారులను రిక్వెస్ట్ చేసినా స్పందించడం లేదని ఎమ్మెల్యే రాజా సింగ్ వాపోయారు. పని చేయని అధికారులపై చర్యలు తీసుకోవాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.హైదరాబాద్ గ్లోబల్ సిటీ కావాలని చాలా ఏళ్లుగా ప్రజలు కోరుతున్నారని చెప్పారు. ప్రతి సారి గ్లోబల్ సిటీ అవుతుందని అంటున్నారు కానీ అది పేపర్ల వరకే పరిమితం అవుతుందని అసహనం వ్యక్తం చేశారు. తన కల హైదరాబాద్ మంచి గ్లోబల్ సిటీ కావాలని చెప్పుకొచ్చారు. తమతో భేటీ అయి సలహాలు తీసుకోవాలని సీఎం రేవంత్ రెడ్డిని ఎమ్మెల్యే రాజాసింగ్ కోరారు.

# బీఆర్ఎస్ నేతల భూ దందాల భాగోతం మొత్తం బయటపెడతాం



**హైదరాబాద్, సెప్టెంబర్12:** 22ఏ సమస్యకు బీఆర్ఎస్ నేతలే కారణమని జడ్చర్ల ఎమ్మెల్యే అనిరుధ్ రెడ్డి మండిపడ్డారు. ఈ 22ఏ పై అసెంబ్లీలో మాట్లాడతానని అన్నారు. శనివారం అసెంబ్లీ వద్ద విలేకర్లతో ఆయన ఇష్టాగోష్టిగా మాట్లాడారు. బీఆర్ఎస్ నేతల భూదందాల భాగోతం మొత్తం బయటపెడతామని తెలిపారు. వాళ్ల హయాంలోనే ప్రభుత్వ భూముల్లో వెంచర్స్ చేశారని విమర్శించారు. వాటిని నిషేధిత జాబితాలో పెట్టాలని కోర్టు ఆదేశించిందని గుర్తు చేశారు.భూబకాసురులు మేం కాదని.. గత పదేళ్ల నాయకులే దోచుకున్నారంటూ బీఆర్ఎస్ నేతలపై కాంగ్రెస్ ఎమ్మెల్సీ అద్దంకి దయాకర్ నిప్పులు చెరిగారు. 22ఏ పై విపక్షాలు తప్పుడు ఆరోపణలు చేస్తున్నాయని ఆరోపించారు. ఈ 22ఏలో కోటి16 లక్షల ఎకరాలు ఉన్నాయనేది అబద్ధమని స్పష్టం చేశారు. 40 ఏళ్లుగా జరిగిన తప్పుల వల్లే నిషేధిత జాబితాలో భూములు ఉన్నాయని ఎమ్మెల్సీ అద్దంకి దయాకర్ వివరించారు.

# అప్రకటిత విద్యుత్ కోతలపై రైతుల ధర్నా.. సబ్‌స్టేషన్ ముట్టడి

**మహబూబ్ నగర్ :** అప్రకటిత విద్యుత్ కోతలతో పంటలు ఎండిపోతున్నాయని ఆరోపిస్తూ వనపర్తి మండలం నాచహల్లి క్రిష్ణగిరి, పెద్దగూడెం తండా, సవాయిగూడెం గ్రామాలకు చెందిన రైతులు శనివారం సబ్‌స్టేషన్ సమీపంలో ఆందోళనకు దిగారు. వనపర్తి--పెబ్బేరు ప్రధాన రహదారిపై బైఠాయించి విద్యుత్ శాఖకు వ్యతిరేకంగా నిరసన తెలిపారు.రైతుల ఆందోళన విషయం తెలుసుకున్న విద్యుత్ శాఖ ఏఈ చంద్రశేఖర్ అక్కడికి చేరుకుని సమస్యను పరిష్కరిస్తామని హామీ ఇస్తూ రైతులను సముదాయించే ప్రయత్నం చేశారు. అయితే డీఈతో మాట్లాడించాలని రైతులు పట్టుబట్టారు. రైతులు మాట్లాడుతూ అసెంబ్లీ సమావేశాల్లో రైతులకు 13 గంటల పాటు ఎలాంటి అంతరాయం లేకుండా విద్యుత్ సరఫరా చేస్తున్నామని ప్రభుత్వం చెబుతోందని, అయితే క్షేత్రస్థాయిలో పరిస్థితి అందుకు భిన్నంగా ఉందని ఆవేదన వ్యక్తం చేశారు.రాష్ట్ర ప్రభుత్వం ఇచ్చిన ఉత్తర్వుల మేరకు రైతులకు నిరంతరాయంగా విద్యుత్ సరఫరా చేయాలని డిమాండ్ చేశారు. . చేశారు. ఈ ఆందోళనలో రైతులతో పాటు బీఆర్ఎస్ మండల అధ్యక్షులు కే మాణిక్యం, సింగిల్ విండో అధ్యక్షులు రఘువరన్ రెడ్డి, మాజీ జడ్పీటీసీ ధర్మనాయక్, మాజీ మార్కెట్ వైస్ చైర్మన్ దేగ మహేష్ రెడ్డి, నాయకులు రవి ప్రకాష్ రెడ్డి, నారాయణ నాయక్, శంకర్ నాయక్, టికె నాయక్, సర్పంచ్ పద్మ వెంకటయ్య, మాజీ సర్పంచ్ బాలకృష్ణ, మహేష్, అంజి, రూప్ల నాయక్, గోవిందు నాయక్,శివ,ఆనంద్, తులసి రామకృష్ణ, శ్రీను, తదితరులు పాల్గొన్నారు .

# బీఆర్ఎస్ నేతలపై కేసులు.. మరి మిస్ ఇంగ్లాండ్ వ్యవహారం ఏమైంది?

**హైదరాబాద్ :**అసెంబ్లీ ప్రాంగణంలో ఇటీవల జరిగిన గందరగోళం నేపథ్యంలో బీఆర్ఎస్ ఎమ్మె ల్యేలు, ఎమ్మెల్సీలపై లైంగిక వేధింపుల కేసు లు నమోదు చేయడంపై ఆ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ స్పందించారు. ఈ కేసులను న్యాయస్థానాల్లో ఎదుర్కొం టామని చెప్పారు. అయితే హైదరాబాద్‌లో జరిగిన మిస్ వరల్డ్ పోటీల సందర్భంగా మిస్ ఇంగ్లాండ్ మిల్లా మ్యాగీ చేసిన ఆరోపణలపై ఏం చర్యలు తీసుకున్నారని రాష్ట్ర డీజీపీని ప్రశ్నించారు."ఈ చెత్త కేసును మేం కోర్టుల్లో ఎదుర్కొంటాం. కానీ హైదరా బాద్‌లో మిస్ వరల్డ్ పోటీల సమయంలో మిస్ ఇంగ్లాండ్‌తో అభ్యంతరకరంగా ప్రవర్తించిన కాంగ్రెస్ నాయకులపై ఆమె చేసిన లైంగిక వేధింపుల ఆరోపణలు ఏమయ్యాయి?" అని కేటీఆర్ ప్రశ్నించారు. నిందితులను



తెలంగాణ పోలీసులు ఇంకా కాపాడుతున్నారా? దీనిపై ఏఐసీసీ అగ్రనేత రాహుల్ గాంధీ వద్ద సమాధానం ఉందా? అని నిలదీశారు. ఈ మేరకు ఆయన 'ఎక్స్' వేదికగా పోస్టు చేశారు.అసెంబ్లీ గేటు ముందు జరిగిన గందర గోళం నేపథ్యంలో ముఖ్య మంత్రి తన పోలీసులతో బీఆర్ఎస్ నేతలపై లైంగిక వేధింపుల కేసు లు నమోదు చేయి ంచడం చట్టాన్ని దుం చేయడమే నని కేటీఆర్ ఆరోపించారు.2025లో తెలంగాణ ప్రభుత్వం హైదరాబాద్ వేదికగా మిస్ వరల్డ్ పోటీలను నిర్వహించింది. ఈ పోటీలపై మిస్ ఇంగ్లాండ్ మిల్లా మ్యాగీ సంచలన ఆరోపణలు చేశారు. హైదరాబాద్‌లో ఉన్న సమయంలో ధనవంతులైన పురుష స్పాన్సర్లను అలరించాలంటూ తనపై తీవ్ర ఒత్తిడి తెచ్చారని మిస్ వరల్డ్ ఆర్గనైజేషన్‌పై ఆరోపించారు. "మేం పోటీలకు వచ్చామో, దేనికి వచ్చామో అర్థం కాలేదు. ఇవేం పోటీలు?" అంటూ అసంతృప్తి వ్యక్తం చేశారు.తనకు ఎదురైన అసౌకర్యంతో మిస్ వరల్డ్ 2025 పోటీల నుంచి మ్యాగీ అర్ధాంతరంగా వైదొలిగి ఇంగ్లాండ్‌కు వెళ్లిపోయారు. స్వదేశానికి చేరుకున్న తర్వాత ఆమె చేసిన వ్యాఖ్యలు తెలంగాణలో రాజకీయ దుమారానికి దారితీశాయి. అధికార, విపక్షాల మధ్య మాటల యుద్ధం జరిగింది. మ్యాగీ ఆరోపణలపై తెలంగాణ ప్రభుత్వం సైతం సీనియర్ ఐపీఎస్ అధికారి నేతృత్వంలో విచారణకు ఆదేశించింది. ఈ నేపథ్యంలోనే తాజా పరిణామాలపై కేటీఆర్ ప్రశ్నలు సంధించారు.

EDITOR PRINTER AND PUBLISHER OWNED BY BILLALPURSARA SHIVA KUMAR, PRINTING AT RIYAZ PRINTING PRESS, S NO 22-8-161, BEHIND NAYAAB HOTEL, CHATTA BAZAR, HYDERABAD, TELANGANA - 500002 AND PUBLISHED FROM H.NO: 2-1-602, TARAKARAMA NAGAR, YELLAMMABANDA, KUKATPALLY, MEDCHEL- MALKAJGIRI DIST, TELANGANA-500 072. PRGI: TGTEL/26/A4985. PHONE NO: +91 8686861338, +91 81215 50907 EMAIL : shivakumarlal@gmail.com


## బీసీల ఆర్థిక, రాజకీయ, సామాజిక గుర్తింపు సీఎం చంద్రబాబుతోనే సాధ్యం



**విజయవాడ:** వెనుకబడిన తరగతుల ఆత్మగౌరవ జీవనమే ఆంధ్రప్రదేశ్ కూటమి ప్రభుత్వ లక్ష్యమని బీసీ సంక్షేమ శాఖ మంత్రి సవిత అన్నారు. బీసీలకు ఆర్థిక, రాజకీయ, సామాజిక గుర్తింపు కోసం ప్రభుత్వం కృషి చేస్తోందన్నారు. ఈ గుర్తింపు సీఎం చంద్రబాబు నాయుడుతోనే సాధ్యమని ఆమె చెప్పుకొచ్చారు. గొల్లపూడి బీసీ భవన్‌లో బీసీ రక్షణ చట్టంపై అవగాహన సదస్సు నిర్వహించారు. ఈ కార్యక్రమానికి మంత్రి సవిత ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా మంత్రి సవిత మాట్లాడుతూ.. ఆంధ్రప్రదేశ్ అసెంబ్లీ ఎన్నికల వేళ మంత్రి నారా లోకేశ్ ఇచ్చిన హామీని నిలబెట్టుకుంటున్నామని అన్నారు. ఆ సమయంలో బీసీ రక్షణ చట్టాన్ని తీసుకొచ్చి అమలు చేస్తామని ఆయన హామీ ఇచ్చారని, ఈ మేరకు చట్టాన్ని తీసుకొచ్చి అమలు చేయబోతున్నట్లు చెప్పారు. దీంతో దేశంలోనే తొలిసారిగా బీసీ రక్షణ చట్టాన్ని అమలు చేయనున్న ఘనత ఆంధ్రప్రదేశ్ రాష్ట్రానికే దక్కుతుందని కొనియాడారు. చట్టం ప్రకారం బీసీలను కులం, వృత్తుల పేరుతో దూషించినా, సంఘ బహిష్కరణకు గురిచేసినా కఠినంగా శిక్షిస్తామని హెచ్చరించారు.

## ఆరోగ్య రంగంలో పెను మార్పులకు డబుల్ ఇంజిన్ సర్కారే కారణం

**అమరావతి:** రాష్ట్రంలో అత్యవసర వైద్యానికి మరింత బలం చేకూర్చేలా నేటి నుంచి క్రిటికల్ కేర్ యూనిట్లు అందుబాటులోకి వచ్చాయి. విజయవాడలో 249 కోట్ల రూపాయల వ్యయంతో నిర్మించిన 9 క్రిటికల్ కేర్ యూనిట్లు, 12 సమగ్ర ప్రజారోగ్య ప్రయోగశాలలను కేంద్ర ఆరోగ్య శాఖ మంత్రి జేపీ నడ్డాతో కలిసి ముఖ్యమంత్రి చంద్రబాబు ప్రారంభిచారు. అంతకుముందు ఉండవల్లిలోని సీఎం నివాసంలో ఇరువురు నేతలు భేటీ అయ్యారు. రాష్ట్రానికి సంబంధించిన పలు కీలక ప్రాజెక్టులపై సుదీర్ఘంగా చర్చించారు. అనంతరం విజయవాడ పాత ఆసుపత్రి వద్ద క్రిటికల్ కేర్ బ్లాక్‌ను కేంద్ర మంత్రి ప్రారంభించారు. 9 సీసీ బ్లాకులు, 12 పబ్లిక్ హెల్త్ ల్యాబ్‌లను వర్చువల్‌గా ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో సీఎంతో పాటు రాష్ట్ర వైద్యారోగ్యశాఖ మంత్రి సత్యకుమార్ యాదవ్, ఎంపీ కేశినేని శివనాథ్ (చిన్ని), స్థానిక ప్రజా ప్రతినిధులు, ఉన్నతాధికారులు పాల్గొన్నారు. పేద, మధ్యతరగతి వర్గాలకు తగ్గనున్న ఖర్చు :



ఈ సందర్భంగా సీఎం చంద్రబాబు మాట్లాడుతూ, "500 బెడ్లతో క్రిటికల్ కేర్ సేవలు అందుబాటులోకి వచ్చాయి. పేద, మధ్యతరగతి వర్గాలకు గణనీయంగా ఖర్చు తగ్గుతుంది. రాష్ట్రంలో ఆరోగ్య రంగాన్ని మరింత పటిష్ఠం చేస్తాం. సంజీవని ప్రాజెక్టు గేమ్‌ఛేంజర్‌గా మారబోతోంది. ప్రధాని మోదీ ఆధ్వర్యంలో ఆయుష్మాన్ భారత్‌గా మారబోతోంది. ఆయుష్మాన్ భారత్ పథకంతో చాలామందికి ప్రయోజనం చేకూరుతుంది. నడ్డా నాయకత్వంలో ఆరోగ్య రంగంలో కొత్త ఆవిష్కరణలు వచ్చాయి. ఆరోగ్య రంగంలో పెను మార్పులకు డబుల్ ఇంజిన్ సర్కారే కారణం. అర్హులైన వారికి రూ.5 లక్షల ఆరోగ్య బీమా. 2047 నాటికి ప్రపంచంలోనే మన దేశం ప్రథమ చంద్రబాబు తెలిపారు. "కేంద్ర సహకారం, రాష్ట్ర సంకల్పం, ప్రజల భాగస్వామ్యంతో ఏపీ దేశంలోనే నెంబర్ 1 స్థానంలో నిలుస్తుంది. ప్రభుత్వం వైద్య సేవలు అందిస్తుంది. ప్రజలు తమ జీవనశైలి, ఆహారపు అలవాట్లను మార్చుకోవాలి. వ్యాధుల నివారణకు సేంద్రీయ వ్యవసాయం విధానమే అత్యుత్తమ మార్గం. ప్రతి ఒక్కరు ఆర్గానిక్ ఆహారంతో పాటు యోగా, వ్యాయామం చేయాలి. ప్రాణాయామం ప్రతి ఒక్కరి దైనందిన జీవితంలో భాగం కావాలి. ఎంత ఒత్తిడి ఉన్నా రోజులో కేవలం 10 నిమిషాలు ప్రాణాయామం చేయాలి. ప్రాణాయామం, ధ్యానం చేస్తే ఎనర్జీ లెవెల్స్ అద్భుతంగా ఉంటాయి. 'హెల్తీ, వెల్తీ, హ్యాపీ ఏపీ' లక్ష్య సాధనలో వైద్య విద్యార్థులు ప్రధాన సారథులుగా నిలవాలి." – సీఎం చంద్రబాబు అత్యవసర పరిస్థితుల్లో మెరుగైన చికిత్స : అయితే కొత్తగా అందుబాటులోకి వచ్చిన క్రిటికల్ కేర్ బ్లాకుల్లో అత్యాధునిక ఆపరేషన్ థియేటర్లు, అల్ట్రాసౌండ్ సదుపాయాలతో పాటు కార్డియాలజీ, నెఫ్రాలజీ, న్యూరాలజీ, న్యూరోసర్జరీ వంటి కీలక విభాగాల సేవలు అందుతాయి. అత్యవసర పరిస్థితుల్లో మెరుగైన చికిత్స అందించేందుకు ఇవి కీలకంగా మారుతాయి. జిల్లా స్థాయిలోనే వ్యాధులను ముందుగానే గుర్తించేందుకు ఐపీహెచ్ ల్యాబరేటరీలు దోహదపడనున్నాయి. ముఖ్యంగా వివిధ రకాల వ్యాధుల నిర్ధారణలో అవసరమైన పరీక్షలు అందుబాటులోకి రావడంతో ప్రజలకు వేగంగా వైద్య సేవలు అందే అవకాశం ఉంటుంది. వైద్య మౌలిక వసతులను క్రమంగా విస్తరిస్తూ ప్రభుత్వ ఆస్పత్రుల్లో సేవల సామర్థ్యాన్ని పెంచే దిశగా ఈ ప్రాజెక్టులు కీలక అడుగుగా నిలవనున్నాయి.

# ఆ ఏడు దశల వెరిఫికేషన్ ఏమైంది? డీఎస్సీపై ప్రభుత్వాన్ని నిలదీసిన జగన్

**అమరావతి:** మెగా డీఎస్సీ సర్టిఫికెట్ల వెరిఫికేషన్‌పై ప్రభుత్వాన్ని ప్రశ్నించిన జగన్ ఏడు దశల తనిఖీ అంటున్నా అక్రమాలు ఎలా జరిగాయని విమర్శ నకిలీ ఖోఖో సర్టిఫికెట్లు, జరగని క్రీడాపోటీల అంశాలను ప్రస్తావించిన వైనం నియామక ప్రక్రియపై ప్రభుత్వం నైతిక బాధ్యత వహించాలని డిమాండ్ ఏపీ ప్రభుత్వ ప్రతి ష్ఠాత్మక మెగా డీఎస్సీపై వైసీపీ అధినేత, మాజీ సీఎం వైఎస్ జగన్ మోహన్ రెడ్డి ఎక్స్ వేదికగా తీవ్ర విమర్శలు చేశారు. ఈ సందర్భంగా సర్టిఫికెట్ల పరిశీలనలో ప్రభుత్వం చెబుతున్న 'ఏడు దశల వెరిఫికేషన్' ప్రక్రియపై ఆయన వ్యంగ్యాస్త్రాలు సంధించారు. ఇన్ని దశల తనిఖీలు జరుగుతున్నాయని చెబుతున్న ప్పటికీ, అక్రమాలు వెలుగుచూడటాన్ని ఆయన ప్రశ్నించారు. ఉపాధ్యాయ అభ్యర్థుల భవిష్యత్తు



తో ప్రభుత్వం తేలికగా వ్యవహరిస్తోందని సోషల్ మీడియా వేదికగా ఆరోపించారు. ఈ సందర్భంగా జగన్ కొన్ని నిర్దిష్ట ఘటనలను ఉటంకించారు. కొందరు విజేతల పేర్లు జాబితాలో గల్లంతవడం, కొన్ని సర్టిఫికెట్లు నకిలీవని స్వయంగా ఖోఖో క్రీడా సమాఖ్య అధికారులు చెప్పడం, ఒక అభ్యర్థి పేర్కొన్న క్రీడా ఈవెంట్‌ను తాము అసలు నిర్వహించలేదని నాగార్జున విశ్వవిద్యాలయం స్పష్టం చేయడం వంటి ఉదంతాలను ఆయన ప్రస్తావించారు. "ఇన్ని అక్రమాలు బయటపడుతుంటే, అసలు ఎక్కడ, ఏం వెరిఫికేషన్ చేశారు?" అని జగన్ ప్రభుత్వాన్ని నిలదీశారు. ఇన్ని లోపాలు స్పష్టంగా కనిపిస్తున్నా, డీఎస్సీ ప్రక్రియను పారదర్శకంగా, నిష్పక్షపాతంగా నిర్వహిస్తున్నామని ప్రభుత్వం ఎలా చెప్పగలదని ఆయన ప్రశ్నించారు. ఈ లోపాలే అక్రమాలకు ఆస్కారం కల్పించాయా అని సందేహం వ్యక్తం చేశారు. జరిగిన తప్పులకు ప్రభుత్వం నైతిక బాధ్యత వహించాలని డిమాండ్ చేశారు. డీఎస్సీ నియామక ప్రక్రియలో నెలకొన్న పరిస్థితులపై సమగ్రమైన వివరణ ఇవ్వాలని ఆయన కోరారు. కాగ, మెగా డీఎస్సీ నియామక ప్రక్రియ ప్రారంభమైనప్పటి నుంచి ప్రతిపక్ష వైసీపీ ప్రభుత్వంపై విమర్శలు చేస్తూనే ఉంది. అయితే, నిబంధనల ప్రకారమే నియామకాలు జరిగాయని, సర్టిఫికెట్ల పరిశీలన పలు దశల్లో పకడ్బందీగా నిర్వహించామని ప్రభుత్వం పలుమార్లు స్పష్టం చేసింది. కొన్ని ఆరోపణలపై అధికారులు మీడియా సమావేశాల్లో వివరణ కూడా ఇచ్చారు. అయినప్పటికీ, తాజాగా జగన్ చేసిన వ్యాఖ్యలతో ఈ అంశం రాష్ట్ర రాజకీయాల్లో మరోసారి చర్చనీయాంశంగా మారింది. ప్రభుత్వం చెబుతున్న పారదర్శకతకు, ప్రతిపక్షం చేస్తున్న ఆరోపణలకు మధ్య డీఎస్సీ ప్రక్రియ రాజకీయ వివాదంగా కొనసాగుతోంది.

## గణేశ్ ఉత్సవాలు.. శాంతిభద్రతల పరిరక్షణలో ఎక్కడా నిర్లక్ష్యం ఉండొద్దు



**అమరావతి, సెప్టెంబర్ 12 ):** గణేశ్ ఉత్సవాల సందర్భంగా ఎలాంటి అవాంఛనీయ ఘటనలు చోటుచేసుకోకుండా ముందస్తు జాగ్రత్తలు తీసుకోవాలని ఆంధ్రప్రదేశ్ హోంమంత్రి వంగలపూడి అనిత ( పోలీసులకు దిశానిర్దేశం చేశారు. ఏపీలోని పలు జిల్లాల ఎస్పీలతో హోం మంత్రి అనిత సచివాలయంలో టెలికాన్ఫరెన్స్ ద్వారా (శనివారం) సమీక్షా సమావేశం నిర్వహించారు. వివిధ అంశాలపై ఎస్పీలతో సుదీర్ఘంగా హోం మంత్రి చర్చించారు. గణేశ్ ఉత్సవాల నిర్వహణపై అధికారులకు కీలక సూచనలు చేశారు. వినాయక చవితి ఉత్సవాలకు అనుమతుల జారీపై ఎస్పీలతో హోం మంత్రి అనిత మాట్లాడారు. ఈ ఉత్సవాల అనుమతుల కోసం అమలు చేస్తున్న సింగిల్ విండో విధానంపై ఉత్సవ కమిటీలకు, ప్రజలకు అవగాహన కల్పించాలని ఆదేశించారు. ఏకదంతుడి మండపాలు, ఊరేగింపుల విషయంలో నిబంధనలపై ప్రజలకు అవగాహన కల్పించాలని హోం మంత్రి దిశానిర్దేశం చేశారు. శాంతిభద్రతలకు ఎలాంటి విఘాతం కలగకుండా పోలీస్ అధికారులు అప్రమత్తంగా ఉండాలని హోం మంత్రి అనిత ఆదేశించారు. ముఖ్యమంత్రి చంద్రబాబు సమక్షంలో నిన్న జరిగిన శాంతిభద్రతల సమీక్షపై ఆయా అంశాలపై ఎస్పీలతో చర్చించామని అన్నారు. శాంతిభద్రతల పరిరక్షణలో ఎక్కడా నిర్లక్ష్యం ఉండకూడదని ఎస్పీలకు.. హోం మంత్రి అనిత స్పష్టం చేశారు.

## మెగా డీఎస్సీపై వైఎస్ జగన్, వైసీపీది దిగజారుడు రాజకీయం



**అమరావతి:** ఆంధ్రప్రదేశ్‌లో కూటమి ప్రభుత్వం అత్యంత ప్రతిష్టాత్మకంగా నిర్వహించిన మెగా డీఎస్సీపై వైసీపీ, వైఎస్ జగన్‌మోహన్ రెడ్డి దిగజారుడు రాజకీయాలకు పాల్పడుతున్నారని ఎమ్మెల్యే బొండా ఉమామహేశ్వరరావు అన్నారు. మెగా డీఎస్సీ ద్వారా సీఎం చంద్రబాబు ప్రభుత్వానికి వచ్చిన పేరు, ప్రతిష్ఠలను తట్టుకోలేక వైసీపీ స్వార్థ రాజకీయాలకు తెరతీసిందని ధ్వజమెత్తారు. డీఎస్సీ అంశాన్ని వైసీపీ నేతలు రాజకీయాలకు వాడుకుంటున్నారని విమర్శించారు. 16,400 మంది డీఎస్సీ యువత భవిష్యత్తుతో వైసీపీ, మాజీ ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్ రెడ్డి రాజకీయాలు చేస్తున్నారని బొండా ఉమా ఆరోపించారు. పచ్చ కామెర్లు ఉన్న వారికి ఊరంతా పచ్చగా కనిపించినట్లు జగన్ వైఖరి ఉందంటూ ఎమ్మెల్యే బొండా ఉమా తీవ్రస్థాయిలో ధ్వజమెత్తారు. గత ప్రభుత్వ హయాంలో ఏపీపీఎస్సీలో అవకతవకలు జరిగాయని ఏపీ హైకోర్టు సైతం వ్యాఖ్యానించిందని చెప్పుకొచ్చారు. నిరుద్యోగులకు దక్కాల్సిన ఉద్యోగాలను అవినీతికి తెరలేపుతూ ఇష్టారీతిన అమ్ముకున్నారని గత ప్రభుత్వంపై ఆయన ఆరోపణలు గుప్పించారు. కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తొలి రోజే ముఖ్యమంత్రి చంద్రబాబు మెగా డీఎస్సీపై తొలి సంతకం చేశారని గుర్తు చేశారు. నిరుద్యోగ యువతకు ప్రతి సంవత్సరం జాబ్ క్యాలెండర్ విడుదల చేస్తామని గతంలో హామీ ఇచ్చిన జగన్.. ఐదేళ్ల పాలనలో కనీసం ఒక్కసారైనా జాబ్ క్యాలెండర్ విడుదల చేశారా? అని సూటిగా ప్రశ్నించారు. అలాగే, గత ఐదేళ్లలో ఒక్క డీఎస్సీ అయినా నిర్వహించారా? అని నిలదీశారు. చదువు చెప్పాల్సిన ఉపాధ్యాయులను మద్యం దుకాణాల ముందు కాపలాగా పెట్టిన ఘనత జగన్ ప్రభుత్వానిదేనని బొండా ఉమా విమర్శించారు. ఇప్పుడు నిరుద్యోగ యువతకు కూటమి ప్రభుత్వం ఉద్యోగ అవకాశాలు కల్పించే దిశగా ముందుకెళ్తుంటే.. వైసీపీ మాత్రం రాజకీయ లబ్ధి కోసం మెగా డీఎస్సీపై తప్పుడు ప్రచారం చేస్తోందని నిప్పులు చెరిగారు. ఏపీ ప్రజలు అన్నింటినీ గమనిస్తున్నారని, రాబోయే స్థానికసంస్థల ఎన్నికల్లో వైసీపీకి వారు తగిన బుద్ధి చెబుతారని ఎమ్మెల్యే ఉమా హెచ్చరించారు.

# ఆదర్శంగా ఏడు జిల్లాల 'ఉత్తమ విధానాలు' – కలెక్టర్ల సదస్సులో భేష్ అనిపించిన ప్రాజెక్టులు

**అమరావతి:** మారుమూల గిరిజన గ్రామాలకు డ్రోన్లతో క్షణాల్లో వైద్య సేవలు, చెత్త నుంచి సంపద సృష్టి, వానల్లేకున్నా ప్రకృతి సేద్యంతో పచ్చని పంటలు, బడి పిల్లల్లో క్రీడాకారుల గుర్తింపు ఇలా వినూత్న ఆలోచనలతో ఆయా జిల్లాల కలెక్టర్లు పాలనలో మార్పులు తీసుకొస్తున్నారు. తమ జిల్లాల్లో విజయవంత ంగా అమలు చేస్తున్న ఇలాంటి ఏడు అద్భుతమైన 'బెస్ట్ ప్రాక్టీసెస్' (ఉత్తమ విధానాలను) కలెక్టర్ల సదస్సులో వారు వివరించారు. ఆయా ప్రాజెక్టుల రూపకల్పన, అమలు తీరు, వాటి ద్వారా ప్రజలకు కలుగుతున్న ప్రయోజనాలను కలెక్టర్లు సదస్సు దృష్టికి తీసుకొచ్చారు. ఆ విశేషాలు ఇలా ఉన్నాయి. గిరిజనులకు వరం ప్రాజెక్ట్ డ్రోన్ : అల్లూరి సీతారామరాజు జిల్లాలో డ్రోన్ ఆధారిత వైద్య సేవలు అద్భుత ఫలితాలు ఇస్తున్నాయి. పీహెచ్‌సీలకు వచ్చే గిరిజనుల రక్త నమూనాలను డ్రోన్ల ద్వారా పాడేరు ఆసుపత్రికి పంపుతున్నారు. పరీక్షల అనంతరం రిపోర్టులను వైద్యులకు వాట్సాప్‌లో పంపి, అవసరమైన మందులను తిరిగి డ్రోన్ ద్వారానే పీహెచ్‌సీకి చేరుస్తున్నారు. ఈ ప్రాజెక్టును



కలెక్టర్ నిశాంతి వివరించారు. రోగులు రిపోర్టుల కోసం ఆసుపత్రుల చుట్టూ తిరిగే బాధ తప్పింది. ఆరు నెలల్లో 1,800 డ్రోన్ల ద్వారా 9,500 రక్త నమూనాలు, 83 వేల మందులు చేరవేశారు. దీనివల్ల 20 వేల మందికి మేలు జరగడమే కాకుండా, 30 మంది యువతకు ఉపాధి లభించింది. ఆణిముత్యాల వేట : పాఠశాల విద్యార్థుల్లోని క్రీడా నైపుణ్యాలను వెలికితీసేందుకు అనంతపురం జిల్లా అడుగులేసింది. ఈ విధానాన్ని కలెక్టర్ ఒ.ఆనంద్ సదస్సులో పంచుకున్నారు. బడి స్థాయి నుంచి జిల్లా స్థాయి వరకు క్రీడలు నిర్వహించి ప్రతిభావంతులను గుర్తించారు. 8 రకాల క్రీడల్లో 25,048 మంది విద్యార్థులు పాల్గొనగా, వీరిలో 45 శాతం బాలికలు ఉండటం విశేషం. పీ-4 విధానంలో క్రీడా ఉపకరణాలు అందించారు. కేవలం రూ. 20 లక్షల ఖర్చుతోనే ఈ క్రీడా సంబరాలు విజయవంతంగా నిర్వహించారు. ఆటిజం పిల్లల కోసం 'స్వర్ణ భవిత' : బాపట్ల జిల్లాలో ఆటిజం సమస్యతో బాధపడే విద్యార్థుల కోసం ప్రత్యేకంగా ఓ స్కూల్‌ను ఏర్పాటు చేశారు. ఈ స్కూల్ పనితీరును కలెక్టర్ వినోద్ కుమార్ వివరించారు. ఈ పాఠశాలలో విద్య, వైద్యం, థెరపీ, సంక్షేమం అందిస్తున్నారు. 'వన్ చైల్డ్ – వన్ ట్రీట్‌మెంట్ – వన్ గవర్నమెంట్ ఎకోసిస్టమ్' విధానంతో ఆటిజం ఉన్న విద్యార్థులను వేగంగా సాధారణ స్థాయికి తీసుకొస్తున్నారు. వర్షాభావానికి చెక్ : లోటు నష్టపోకుండా ఉండేందుకు అద్భుత విధానం అమలవుతోంది. రుతుపవనాలకు ముందే పొడి నేలలో విత్తనాలు విత్తుతున్నారు. కలెక్టర్ సిరి దీనిపై ప్రజెంటేషన్ ఇచ్చారు. 'సీడ్ పెల్లటైజేషన్' విధానం ద్వారా పప్పుదినుసులు సహా 9 రకాల పంటలు సాగు చేస్తున్నారు. వానలు లేకున్నా, ఎప్పుడు వర్షం పడినా విత్తనాలు మొలకెత్తుతాయి. 1.94 లక్షల ఎకరాల్లో ఈ ఇక్కడ ఉష్ణోగ్రతలు కూడా 10-20 డిగ్రీల మేర తక్కువగా నమోదు కావడం విశేషం.

# అల్లూరి జిల్లాలో భారీ వర్షాలు – కొట్టుకుపోయిన వంతెన – 15 గ్రామాలకు రాకపోకలు బంద్

**అమరావతి:** వాయవ్య–పశ్చిమ మధ్య బంగాళాఖాతం ఆనుకొని ఉన్న దక్షిణ ఒడిశా, ఉత్తరాంధ్ర తీర ప్రాంతాలపై అల్పపీడనం కొనసాగుతోంది. దీని ప్రభావంతో రెండు రోజులపాటు రాష్ట్రంలో విస్తారంగా వర్షాలు కురిసే అవకాశం ఉందని విపత్తు నిర్వహణ సంస్థ ఎండీ ప్రఖర్ జైన్ తెలిపారు. వర్షాల నేపథ్యంలో ప్రజలు అప్రమత్తంగా ఉండాలని, తగిన జాగ్రత్తలు తీసుకోవాలని సూచించారు. తీరం వెంబడి బలమైన గాలులు వీస్తాయని, మత్స్యకారులు వేటకు వెళ్లరాదని హెచ్చరించారు. అల్పపీడన ప్రభావంతో ఉత్తరాంధ్ర జిల్లాల్లో అక్కడక్కడ మోస్తరు నుంచి భారీ వర్షాలు, దక్షిణ కోస్తాలో మోస్తరు వర్షాలు కురుస్తాయని వెల్లడించారు. ఉత్తరాంధ్ర తీరంలో గంటకు 50 నుంచి 60 కిలోమీటర్లు దక్షిణ కోస్తా తీరం వెంట 40 నుంచి 50 కిలోమీటర్ల వేగంతో బలమైన గాలులు వీచే అవకాశం ఉంది. మత్స్యకారులు వేటకు వెళ్లరాదు: అల్పపీడన ప్రభావంపై ప్రభుత్వం హైఅలర్ట్ ప్రకటించింది. ఇవాళ, రేపు రాష్ట్రంలో వర్షాలు కురిసే అవకాశం ఉన్నందున ప్రజలు అప్రమత్తంగా ఉండాలని హోంమంత్రి అనిత సూచించారు. అల్పపీడన పరిస్థితులపై అధికారులతో ఎప్పటిక



ప్పుడు సమీక్షిస్తున్నామని తెలిపారు. వర్షాలతో పాటు ఈదురు గాలులు, పిడుగులు పడే ప్రమాదం ఉన్నందున ప్రజలు చెట్లు, భారీ హోర్డింగుల కింద నిలబడవద్దని సూచించారు. అత్యవస రమైతే తప్ప, బయటకు వెళ్లొద్దని, మత్స్యకారులు చేపల వేటకు వెళ్లరాదని కోరారు. మరోవైపు మన్యం, అల్లూరి, పోలవరం జిల్లాల అధికారులు అప్రమత్తంగా ఉండాలని మంత్రి సంధ్యారాణి అధికారులను ఆదేశించారు. వాగు, వంకలు దాటుతూ పాఠశా లలకు వెళ్లే విద్యార్థుల విషయంలో తల్లిదండ్రులు ప్రత్యేక జాగ్రత్తలు తీసుకోవాలని, సూచించారు. భారీ వర్షాలకు కొట్టుకుపోయిన వంతెన: అల్లూరి సీతారామరాజు జిల్లాలో రెండు రోజులుగా భారీ వర్షాలు కురుస్తున్నాయి. జీకే విధి మండలం దారకొండ పంచాయతీ చిన్న గంగవరం వద్ద తాత్కాలికంగా ఏర్పాటు చేసిన వంతెన కొట్టుకుపోయింది. ఆంధ్రా – ఒడిశా సరిహద్దులోని 15 గ్రామాలకు ఈ వంతెనపై నుంచే రాకపోకలు సాగిస్తుంటారు. 2024లో భారీ వర్షాలకు వంతెన కొట్టుకుపోవడంతో తాత్కాలిక వంతెన ఏర్పాటు చేశారు. ప్రస్తుతం అది కూడా ధ్వంసం కావడంతో 15 గ్రామాలకు రాకపోకలు నిలిచిపోయాయి. కొత్తగా బ్రిడ్జి నిర్మించాలని ఆయా గ్రామాల గిరిజనులు కోరుతున్నారు. రహదారులు జలమయం: మరోవైపు ఎన్టీఆర్, కృష్ణా జిల్లాల్లో ఉదయం నుంచి ఓ మోస్తరు వర్షం కురుస్తోంది. విజయవాడలో వాన దంచికొట్టింది. భారీ వర్షానికి రహదారులు జలమయమయ్యాయి. నగరంలోని లోతట్టు ప్రాంతాల్లోకి వాననీరు చేరింది. దట్టంగా కమ్ముకున్న మేఘాలతో చీకటి వాతావరణం నెలకొంది. నగరంలో ఉదయం నుంచే వాతావరణం పూర్తిగా మారిపోయింది.

## జగన్ నాతో నీతులు చెప్పించుకునే స్థాయికి దిగజారారు

**అమరావతి, :**



మాజీ మంత్రి వివేకానందరెడ్డి హత్య కేసులో అప్రూవర్‌గా మారిన దస్తగిరి అమరావతికి వచ్చారు. తనను ఇబ్బంది పెడుతున్న వారిపై చర్యలు తీసుకోవాలని సీఎం చంద్రబాబును కలిసి వినతిపత్రం ఇచ్చేందుకు దస్తగిరి దంపతులు అమరావతికి వచ్చారు. వైసీపీ ప్రభుత్వంలో తనను చంపేస్తానని బెదిరించిన అధికారులే ఇప్పటికీ ఇబ్బంది పెడుతున్నారంటూ దస్తగిరి వ్యాఖ్యానించారు. జగన్ తనతో కూడా నీతులు చెప్పించుకునే స్థాయికి దిగ జారారంటూ దుయ్యబట్టారు. రాష్ట్రం గురించి మాట్లాడే ముందు సొంత బాబాయ్ కూతురికి న్యాయం చేయాలని డిమాండ్ చేశారు. వివేకా కేసులో వాస్తవాలు, మనీలాండరింగ్‌పై సీఎంకు వివరాలు అందిస్తానని దస్తగిరి తెలిపారు. సిద్ధార్థ్ లూథ్రా వద్ద తాను వకాలత్ తీసుకున్నట్టు నిరూపిస్తే జైలుకు వెళ్లేందుకు సిద్ధమని.. నిరూపించలేకపోతే జగన్ రాజకీయాలు వదులుకుంటారా అంటూ సవాల్ విసిరారు. వివేకా కేసులో జగన్, భారతి దర్యాప్తు సంస్థలకు సహకరించాలని దస్తగిరి కోరారు.